
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 03, నవంబర్ 2023 16 పేజీలు

## నామినేషన్లకు సర్వం సిద్ధం




2లో...

# సూర్యాపేటలో ఛతుర్ముఖ పోటీ

నేటికి ఖరారు కాని కాంగ్రెస్ అభ్యర్థి

నేటి నుండి నామినేషన్‌లు స్వీకరణ

ప్రచారం ముమ్మరం చేసిన బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ







2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : సంకినేని వెంకటేశ్వరరావు (బీజేపీ) , వట్టే జానయ్య (బీఎస్పీ) శాసనసభ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట నియోజకవర్గంలో ఛతుర్ముఖ పోటీ జరుగుతుంది. కాంగ్రెస్ అభ్యర్థి నేటికి ఖరారు కాకపోయినప్పటికి ఒకటి రెండు రోజుల్లో ఖరారు కానందున ఛతుర్ముఖ పోటీ జరగనుంది. బీఆర్ఎస్ నుండి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, బీజేపీ నుండి సంకినేని వెంకటేశ్వరరావు, బీఎస్పీ నుండి వట్టే జానయ్య పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుండి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డిలు టిక్కెట్ కోసం పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తుందో రెండు రోజుల పాటు వేచి చూడాల్సిందే. జగదీశ్వర్‌రెడ్డి **2001**లో టీఆర్ఎస్ సూర్యాపేట ఇంచార్జ్‌గా పనిచేశారు. **2009**లో హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. **2009**లో సూర్యాపేట టీఆర్ఎస్ ఇంచార్జ్‌గా పనిచేశారు.

## రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న కేసీఆర్



16లో...

పెన్‌పహాడ్,ప్రభాతవార్త: రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలనను సాగిస్తున్నారని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

## నలుగురు బిజెపి అభ్యర్థుల ఖరారు









2లో...

ప్రభాతవార్త సూర్యాపేట : బిజెపి అదిష్టానం ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల మూడవ జాబితాను విడదల చేసింది. 35మందితో అభ్యర్థుల జాబితాను ప్రకటించగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నలుగురు అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. రెండవ జాబితాలో నలుగురు అభ్యర్థులను ఖరారు చేయగా, మూడవ జాబితాలో మరో నలుగురు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇంకా నలుగురు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. దీంతో ఆశావాహులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# సూర్యాపేటలో ఛతుర్ముఖి పోటీ

(మొదటి పేజీ తరువాయి..)

2013న నల్లగొండ జిల్లా ఇంచార్జ్‌గా పనిచేశారు. 2014లో స్వతంత్ర్య అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావుపై జగదీశ్వర్‌రెడ్డి గెలుపొందారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో విద్యా శాఖ మంత్రిగా పనిచేశారు. 2018లో రెండవ సారి సూర్యాపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం మూడవ సారి అదే నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుండి బరిలో నిలిచారు. తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం చేస్తూ గెలిపించాలని కోరుతున్నారు. హ్యాట్రిక్ సాధించేందుకు ప్రజలు సహకరించాలని కోరుతున్నారు. ప్రచారంలో ముందు భాగంలో నిలిచారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పార్టీ మ్యానిఫెస్టోను ఇంటింటికి వివరిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. భారీ మెజార్టీతో గెలిపించాలని, అభివృద్ధిని ఆశీర్వదించాలని కోరుతున్నారు. ఈ సారి ఛతుర్ముఖ జరుగుతుండడంతో అభ్యర్థులంతా గెలుపై దృష్టి సారించారు. బీజేపీ నుండి సంకినేని వెంకటేశ్వరరావు పోటీల్లో నిలిచారు. గత వారం రోజులుగా నియోజకవర్గంలో ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ గెలిపించాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అక్రమాలను ఈ ఎన్నికల్లో ఎండగట్టాలని బీఆర్ఎస్‌ను ఓడించాలని, బీజేపీకు పట్టం కట్టాలని కోరుతున్నారు. 1999లో సంకినేని వెంకటేశ్వరరావు తుంగతుర్తి నియోజకవర్గం నుండి ఎఎమ్మెల్యేగా గెలుపొందారు. 2012లో తెలుగుదేశం పార్టీకు రాజీనామా చేసి ఎస్సార్‌సీపీలో చేరారు. 2014లో బిజేపీ నుండి పోటీ చేసి సూర్యాపేట ఎమ్మెల్యే పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు పనిచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. ప్రచార హోరు పెంచారు. బీఎస్పీ బొట్టే జానయ్య రంగంలో నిలిచారు. బీఆర్ఎస్‌లో పనిచేస్తూ ఇటీవల కాలంలో ఆ పార్టీని వీడి బీఎస్పీలో చేరారు. రాష్ట్ర బీఎఎఈస్ప అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణకుమార్, వట్టె జానయ్యకు టిక్కెట్ ఇచ్చి పోటీలో నిలిపారు. జానయ్య కూడా నియోజకవర్గంలో పార్టీ ప్రచార హోరును పెంచారు. మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఓట్లు వేసి గెలిపించాలని జానయ్య కోరుతున్నారు. బీసీ కావడంతో బీసీ ఐక్యత నినాదాన్ని ఆయుధంగా మలిచారు. వామపక్షాల అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. సూర్యాపేట నియోజకవర్గంలో 2,35,231 మంది ఓటర్లు ఉన్నారు. 1,15,638 మంది పురుష ఓటర్లు, 1,19,576 మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్ ఓటర్‌లు 17 మంది ఉన్నారు. ఎన్నికల్లో ఓటర్లు ఎవరిని ఆశీర్వదించనున్నరో వేచి చూడాల్సిందే. నియోజకవర్గంలో ప్రచార జోరు పుంజుకుంది. ఎన్నికల ప్రచార రథాలను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నారు.

## మూడవ జాబితా విడుదల చేసిన పార్టీ అదిష్టానం

(మొదటి పేజీ తరువాయి..)

నల్లగొండ బిజెపి అభ్యర్థిగా మాదగోని శ్రీనివాస్‌గౌడ్, దేవరకొండ అభ్యర్థిగా కేతావత్ లాలునాయక్, హుజూర్‌నగర్ అభ్యర్థిగా చల్లా శ్రీలతారెడ్డి, ఆలేరు అభ్యర్థిగా పడాల శ్రీనివాస్‌ను అభ్యర్థిత్వాలను ఖరారు చేసింది. మిగిలిన నలుగురు అభ్యర్థులను కూడా ఒక్కటి, రెండు రోజుల్లో ప్రకటించనుంది. హుజూర్‌నగర్ అభ్యర్థి శ్రీలతరెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిచింది. ప్రస్తుతం నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా పనిచేస్తున్నారు. ఈ మధ్య కాలంలోనే ఆమె బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో ఇక ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. అదేవిధంగా మాదగోని శ్రీనివాస్‌గౌడ్, లాలునాయక్, పడాల శ్రీనివాస్‌లు కూడా బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు. వారి సేవలను గుర్తించిన అదిష్టానం ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించింది. మూడవ జాబితాలో కూడా బిసిలకు సముచిత ప్రాధాన్యం కల్పించారు.

## పలువురిని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే వేముల

**నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డెగోని నర్సింహ్మా ఇటీవలి గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి వారి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు మాజి శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన పార్టీ యూత్ నాయకులు బోడ శంకర్ మాతృమూర్తి ముత్తమ్మ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపి ఓదార్చారు. ఆయన వెంట మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, వడ్డె



భూపాల్ రెడ్డి, గాయం శ్యాంసుందర్ రెడ్డి, గడ్డం పశుపతి, సంపత్, ఉన్నారు.

## సంపద పెంచాలి.. ప్రజలకు పంచాలి

**ఎమ్మెల్యే అభ్యర్థి డా. గాదరి కిశోర్ కుమార్**



**అడ్డగూడూరు, ప్రభాతవార్త:**

కేసిఆర్ బీమా పేదలకు ధీమాగా ఉంటుందని తుంగతుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. గాదరి కిశోర్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో సంపద పెంచి పేదలకు పంచాలన్నదే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని కిషోర్ కుమార్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని లక్ష్మిదేవికాలువ, ధర్మారం, మానాయికుంట, గట్టుసింగారం, గోవిందపురం, చిన్న పడిశాల, జానకీపురం, చౌళ్లరామారం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిఆర్ఎస్ పాలనలోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని వివరించారు. బిఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని ప్రజలను కిశోర్ కుమార్ అభ్యర్థించారు. మూడోసారి తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నూతనంగా ఏర్పాటైన అడ్డగూడూరు మండలానికి బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి బనాదిగాని కాల్వ ద్వారా అడ్డగూడూరు మండలానికి నీళ్లను అందించి మరింత అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ విష్ణువర్ధన్ రావు, ఎంపిటీసీ కోఆప్షన్ సభ్యులు ఆంటోనీ, ఎంపిటిసి చిగుళ్ల ఉపేంద్ర, సర్పంచులు శీలం జ్యోతి, బొడ సుభద్ర, మద్ది సత్తయ్య, కొప్పుల మోహన్ రెడ్డి, కొప్పుల సోమిరెడ్డి, నాయకులు మహేంద్రనాథ్, సత్యం గౌడ్, భాస్కర్ రెడ్డి, వెంకన్న, జగన్, బాబుమాహాజన్, కృష్ణారెడ్డి, మహేందర్ ఆయా గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి మండల ఎస్సై సైదాబాబు ప్రసిద్ధశైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆయనకు స్వామి వారి శేష వస్త్రాలను అందజేసి వేదాశ్వీచనాలను , తర్థ ప్రసాదాలను అందించారు. వచ్చే ఎన్నికల్లో అందరూ ప్రశాంతమైన వాతావరణంలో ప్రచారం నిర్వహించుకోవాలని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని , మండలంలో శాంతిభద్రలను కాపాడడంలో పోలీసులకు సహకరించాలని ఆయన ప్రజలను, వివిధ పార్టీల నాయకులను కోరారు.

## పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి వేముల

**నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజి శాసన సభ్యులు నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గురువారం ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

ఆడపిల్లలను తప్పనిసరిగా తల్లిదండ్రులు చదివించాలని మహిళా సాధికారికత కేంద్రం డీహెచ్ఈడబ్ల్యూ స్పెషలిస్టు రాణి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన జూనియర్ కళాశాలలో మహిళా సాధికారిక జిల్లా మహిళా కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినులకు బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల అభ్యున్నతి కోసమే బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న సమాజంలో ఆడపిల్లలు ఆర్థికంగా మానసికంగా ఎదగాలని దీని కోసం తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా ఉన్నత చదువులు చదివించాలన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**

సమాచార హక్కు ప్రజావేగుల న్యాయ సేవా సమితి 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆ సమితి రాష్ట్ర కార్యదర్శి షబ్బీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోశాధికారి అద్దంకి శ్రీశైలాచారి మాట్లాడుతూ సమాచార చట్టం 2005 అందరూ సద్వినియోగం చేసుకోవాలని , చట్టంలోని ముఖ్యమైన సెక్షన్లపై అవగాహన కల్పించారు. ఆసక్తి గల నూతన కార్యకర్తలకు సభ్యత్వం ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి మందుల సైదులు, నకిరేకల్ గౌరవ ఇంచార్జ్ అహమ్మద్ పటేల్ , గర్దాసు వెంకన్న, నియోజకవర్గ ఇంచార్జ్ పులిజాల రమేశ్, హైద్రాబాదు అధ్యక్షుడు సయ్యద్ , యాదయ్య, యుసుఫ్ అలి, నాగాచారి, జట్టు అంజయ్య, పెంజెర్ల మహేశ్, మహమ్మద్ అలి, కృష్ణ, అక్బర్, మీలా కిషోర్, యండి బాబా, శ్రీను, మాన్సూర్, రాంగోపాల్ రెడ్డి, శంకర్, కృష్ణ, మాధవ రెడ్డి, గణేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్లకు సర్వం సిద్ధం

## ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ అసెంబ్లీ స్థానానికి ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో భాగంగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు సమరి ్పంచే ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్ మెయిన్‌రోడ్‌లోగల తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించే రిటర్నింగ్ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఇక్కడ ఈనెల 3వ తేదినుండి నామినేషన్లను నవంబర్ 10 వరకు స్వీకరిస్తారు. అలాగే నవంబర్ 13న నామినేషన్లను పరిశీలించనున్నారు. 15వతేదీన పోటీ నుంచి తప్పుకునేందుకు నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉంది. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. హుజూర్‌నగర్‌లో నామినేషన్ల కోసం ఏరా ్పటు చేసిన రిటరి ్నంగ్ ఆఫీసర్ కార్యాలయంను గురువారం జిల్లా కలెక్టర్ ఎస్.వెంక ట్రావు, ఎస్‌పి రాహుల్ హెగ్డేలు పరిశీలించారు. నామినేషన్ల వేళ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం సూచించిన వి ధంగా నామినేషన్ పత్రాలను నింపి ఇవ్వాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు తమ పార్టీకి సంబంధించి ఇచ్చే గుర్తింపు అయిన బిఫాంను నామినేషన్ల సమయంలో సమరి ్పంచకపోతే స్వతంత్ర అభ్యర్థిగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు ఎని ్నకల సంఘం నియమావళికి లోబడి నామినేషన్లు వేయడంతోపాటు ప్రచారాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ తెలిపారు.



# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరికః నోముల భగత్

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 2:**

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ది నోముల భగత్ అన్నారు. గురువారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ , వివిధ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఅర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలోమాజీ ఉపసర్పంచ్ ఉడుతూరి మట్టారెడ్డి, బూరుగు పెద్ద సాంబయ్య, బూరుగు కాశయ్య, బూరుగు చినసాంబయ్య, మోటమర్రి కొండలు, మధ్యల అంజయన, మోటమర్రి మురళి, గోరేటి వెంకటేశ్వర్లు, బూరుగు ప్రభాకర్, తుమ్మ కోటేష్, బూరుగు శేఖు, బూరుగు వెంకటేశ్వర్లు, బూరుగు వేఖు, నామ మహేష్,, బూరుగు రవి, పంగ



మల్లీఖార్జున్, మేదరి శివ, తరి వేఖు, అశోక్, ఏసురాజు తదితరులు చేరగా కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, శ్రీనివాస్‌రెడ్డి, రావుల లింగయ్య, పంగ లక్ష్మణ్, బొమ్మిశెట్టి అంజనేయులు, కొంగరి రమణయ్య, బూడిద శేఖర్, గార్లపాటి ఎల్లయ్య, ఊర అఖల్ తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు వట్నాల వెంకట రామారావు, అల్లాదుర్గం రాజశేఖర్‌లు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బుధవారం బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి పంజాల రమేష్‌గౌడ్, కనకబోయిన రాజమల్లేశం, కడెం కుమార్ తదితరులున్నారు.

# వారసత్వ రాజకీయాలకు గుణపాఠం చెప్పాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, అభ్యర్ధి నివేదితరెడ్డి**

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 2:**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వారసత్య రాజకీయాలు నడిపిస్తున్నాయని అయా పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, సాగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్ధి కంకణాల నివేదితరెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం వారసత్వ రాజకీయాకలు వ్యతిరేకంగా నిడమనూరు నుంఇ హాలియా వరకు పాదయాత్ర ద్వేరా ర్యాలీ నిర్వహించారు. అనంతరంవ ఖరు మాట్లాడుతూ సాగర్‌లో కాంగ్రెస్ పార్టీ పోటీ నుంచి తండ్రి తప్పుదోవడం కుమారుడు బరిలో ఉండడం, అదే విదంగా బీఆర్ఎస్ పార్టీ కూడా తండ్రి అనంతరం కుమారడిని పోటీ చేయించడం వారసత్య రాజకీయాలను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నాయని విమర్శించారు. మోదీ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక సంక్షేమ పథకాలను కొనసాగించిందని, బీజేపీ కార్యకర్తలు మోదీ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో చైతనవ్యం తేవాలని,



ఇంటింటికి ప్రచారం నిర్వహించి పార్టీ బలోపేతానికి అభ్యర్ధి విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ రవినాయక్, కొంపల్లి శ్రీనివాస్‌యాదవ్, మన్నెం రంజిత్‌యాదవ్, చలమల వెంకట్‌రెడ్డి, చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, సుంకరి నారాయణరెడ్డి, ఉయ్యాల నర్సింహాగౌడ్, శంకర్, అకుల నరేస్, పాండునాయక్, వినోద్, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, స్వాతి, జ్యోతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త**



బీబీనగర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పెద్దపలుగు తండాకు చెందిన కాంగ్రెస్, బిజెపిలకు చెందిన కార్యకర్తలు, నాయకులు రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులుల ఆధ్వర్యంలో సుమారు 40 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బిఆర్ఎస్‌లో చేరినట్లు వారు ప్రకటించారు. ఈ కార్యరకంలో ఆకుల ప్రభాకర్, యువజన నాయకులు జడల యషల్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, గుంటిమీది అశోక్, బరా మ్రవత్ బుచ్చాల్ నాయక్, రమేష్, పాండు, బుచ్చా నాయక్, వీరా నాయక్, దస్రు, నరేష్, రమేస్, బాలాజీ, శ్రీకాంత్, సంతోష్, రవి, నరసింహా, రాజేష్, సంతోష్, రాజు, సాయి, రాకేష్, నాగ సింహా, మున్నా, సుమన్, శ్రీకాంత్, రవి, నాగరాజు, శ్రీధర్, బన్నీ, శివప్రసాద్ తదితరులునా న్నరు.

# ఇంటింటి ప్రచారం నిర్వహించిన కుంభం సతీమణి

**బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్శి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ అనిల్ సతీమణి కుంభం కిరణ్ జ్యోతి బుధవారం రాత్రి బీబీనగర్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆడుగడుగున ప్రజలు, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ నీరాజనం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. గత ఎన్నికల్లో తన భర్త ఓటమి చెందినా, పార్టీ అధికారంలో లేకపోయినా మొక్కవోని ధైర్యంతో నిత్యం నియోకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నాడని, ఒక్క సారి అవకాశం కల్పిస్తే భువనగిరి నియోజవకర్గంను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ గెలుపుతోనే ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ది సాధిస్తుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ నాయకుల మోసపు మాటలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, కో-ఆర్డినేటర్ శిరీష్‌రెడ్డి, పంజాల పెంటయ్యగౌడ్, ఎర్రం మనోహర్, బెండ ప్రవీణ్, రాజేందర్ నాయక్, ఉప్పలయ్య తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

**చౌటుప్పల్, నవంబర్ 2 ప్రభాతవార్త**



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు గడ్డతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరిన జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు అనిల్, రావుల స్వామి, చింతల సాయిలు, కొందూరు వెంకన్న, బత్తుల లింగస్వామిలతో పాటు బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన వంద మంది కార్యకర్తలు బుధవారం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు కేతరాజు అచ్చయ్య, ముప్పిడి సైదులుగౌడ్, పందుల రాజేష్, మల్కాపురం నర్సింహా, నరసింహా, కళ్లెం దయాకర్‌రెడ్డి, బండమీది వెంకటేశం, యూసుఫ్, పెద్దగోని రమేష్‌గౌడ్, వెలుగు రాంబాబు తదితరులున్నారు.

# ఎమ్మెల్యే గెలుపుపై విస్తృత ప్రచారం చేయండి

**అనంతగిరి, ప్రభాతవార్త :**

అనంతగిరి మండలంలో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా లక్కవరం, శాంతినగర్, గొండ్రియాల, కొత్తగూడెం, కృష్ణాపురం, మొగలాకోట తోపాటు పలు గ్రామాలలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రచారం విజయవంతం చేయాలని ముఖ్య నాయకుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE-CUM-ASSISTANT SESSIONS JUDGE, AT: IBRAHIMPATNAM.
O.S NO. 121 OF 2023

Between:
CHINTHALA VENKAT NARAYANA REDDY and Others ....Petitioners.
AND
1.The Tahsildar Maheshwaram, Ranga Reddy Dist
2.The Tahsildar Bhongir, Yadadri Bhuvanagiri Dist
3.All Concerned ....Respondents

To,
The Tahsildar Maheshwaram, Bhongir and All Concerned, Please take notice that the above named plaintiffs have filed suit for Declaration of Legal Heirs/ Successors of Late Smt. **CHINTHALA VANAJA, W/o. CHINTHALA VENKAT NARAYANA REDDY.** If any person or persons having any objection(s) in that regard may kindly approach the HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE-CUM-ASSISTANT SESSIONS JUDGE, AT: IBRAHIMPATNAM., on **24-11-2023 at 10.30 A.M.** failing which the matter will be heard according to law.

// BY ORDER OF COURT//
**Sd/- M/s. KALARU ASHOK**
Advocate
Office at # 37-113, Plot No.159, Anusree Residency, Flat No.201, Sree Colony, Street No.4, Neredmet, Malkajgiri 500 056, Ph:9866162819

# దళితులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

–ములకలపల్లి రాములు

మునగాల, ప్రభాతవార్త :



మునగాల కేంద్రంలో ఉన్న మోడి సర్కార్ రాష్ట్రంలో కేసిఆర్ రాజ్యాంగంలో సంక్రమించి హక్కుల ను ఉల్లంఘిస్తూ దళితులను పేదలను మోసం చేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. దళితుల సమస్యలపై డిసెంబర్ 4న చలో ఢిల్లీ రాష్ట్రపతికు కోటి సంతకాల సకరణలో భాగంగా గురు వారం మునగాల మండల కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బికేఎంయు జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజుతో కలిసి ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ..కేంద్రంలో ఉన్న మోడి సర్కార్ భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి దళితులకు ఆ రాజ్యాంగంలో కల్పించినటువంటి హక్కులను కాల రాస్తున్నారని వారు విమర్శించారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు జరపాలని, ఎసీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానంలో దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు లాంటి మోసపు మాటలు చెప్పి దళితులను మోసం చేస్తున్నారని వారు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్య క్షులు సోమపంగు జానయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు సిఐటియు మండల కన్వీనర్ బచ్చుల కూర స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణా రెడ్డి, కిన్నెర వెంకన్న గడ్డం వెంకన్న, మాతంగి పుల్లయ్య, ఉప్పల పిచ్చమ్మ, రిటైర్డ ఉపాధ్యాయులు ఒరుగంటి రవి, సంజీవరావు, అప్పారావు, ఎల్వి ప్రసాద్ పాల్గొన్నారు.

# ఒంటరిగానే సిపిఎం పోటీ

–ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలల్లో పోటీకి నిర్ణయం

–కాంగ్రెస్ సిపిఎంకు కుదరని పొత్తు

నడిగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త:

కొద్దిరోజులుగా వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ మధ్య పొత్తు విషయమై జరుగు తున్న చర చ్లు కొలిక్కిరాలేదు. ఎట్టకేలకు సిపిఎం ఒంటరిగానే పోటీ చేయాలని నిర్ణయించుకుంది. మిర్యాలగూడ, వైరా స్థానాల్లో పోటీ చేసేం దుకు సిపిఎంకు అవకాశం ఇవ్వాలని కోరగా అందుకు కాంగ్రెస్ అదిష్టానం ఒప్పుకోక పోవడంతో పొత్తు బెడిసి కొట్టింది. దీంతో సిపిఎం ఒంటరిగానే పోటీ చేయాలని నిర్ణయించడం గురువారం ఆ రాష్ట్ర పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటన చేశారు. రాష్ట్రంలో 17స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరుస్థానాల్లో పోటీకి అభ్యర్థులను నిలబెడుతామని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థుల పేర్లు ప్రకటించ లేదు కాని ఏస్థానాల్లో పోటీ చేయాల్లో మాత్రం నిర్ణయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, నల్లగొండ, కోదాడ, హుజూర్‌నగర్, నకిరేకల్, భువనగిరి స్థానాల్లో సిపిఎం అభ్యర్థులు పోటీ చేస్తారని వీరభద్రం స్పష ్టం చేశారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లో పోటీ చేసే విషయమై ఒక్కటి రెండు రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నట్లు సూర్యాపేట జిల్లా సిపిఎం నాయకులు పేర్కొన్నారు. దీంతో పలు నియోజకవర్గాలల్లో సిపిఎం పోటీ చేస్తుండటంతో ఆయా పార్టీల నుండి నలుగురు, ఐదు అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవనున్నారు. కొద్ది రోజులుగా సిపిఎం, కాంగ్రెస్‌కు పొత్తు కుదురుతుందని ఎంతగానో ఆశించిన సిపిఎం పార్ట్ శ్రేణులు నిరాశకు గురైయ్యారు. ఎన్నికల్లో పోటీచేసి తమ సత్తా నిరూపించాలని అభిప్రాయానికి సిపిఎం నాయకులు వచ్చారు. ఆయా నియోజకవర్గాలల్లో గట్టిపోటీ ఇస్తామని నాయకులు పేర్కొంటున్నారు. ఒక్కటి, రెండు రోజుల్లో అభ్యర్థుల పేర్లను ఖరారు చేయనున్నారు.

# మానవత్వం చాటుకున్న కోదాడ స్వర్ణ భారతి ట్రస్ట్

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

పట్టనంలోని 32వ వార్డులో అనారోగ్య సమస్యలతో మంచానికే పరిమితమైన పిడతల సైదులు కటుంబానికి కోదాడ స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులు అండగా నిలిచారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో పేదరికంతో ఇద్దరు పిల్లలతో ఇబ్బందులు పడుతున్న వారి భార్య కళ్యాణికి రూ.10వేలు ఆర్థిక సహాయంతో పాటు నెలకి సరిపడా నిత్యవసరాలు అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ..పిడతాల సైదులు కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండదండలుగా ఉంటామన్నారు. వారి పిల్లల ఉన్నత చదువులకై ట్రస్ట్ పక్షాన తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో స్వర్ణ భారతి ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి



ఇరుకుల్లా చెన్నకేశవరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పైడిమర్రి సత్తిబాబు, వెంపటి మధు, స్థానిక కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, బడుగుల సైదులు, యదా సుధాకర్, యదా శ్రీనివాసరావు, బండారు శ్రీను, వెంపటి ప్రసాద్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎవ్వరికి పట్టని బిటీరోడ్డు నిర్మాణం

నడిగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త:



మండలంలోని నారాయణపురం క్రాస్‌రోడ్డు నుండి గ్రామ వెలుపల వరకు కిలోమీటర్ దూరం రోడ్డు అధ్వానంగా తయారు కావడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఏండ్ల తరబడి అధ్వానంగా ఉండటంతో పాదాచారులు సైతం నడిసి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రోడ్డుపై గుంటలు పడి కంకర తేలింది. ద్విచక్ర వాహన చోదకులు కింద పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. రద్దీగా ఉండే రహదారి అధ్వానంగా ఉండటంతో అవస్థలు తప్పడం లేదు. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. బీటి రోడ్డు నిర్మించాలని అధికారులకు పలుసార్లు విన న్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే బీటిరోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# అభ్యర్థి గెలుపుకై ప్రత్యేక పూజలు

మునగాల, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గణపారం, రేపల గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపును కాంక్షిస్తూ వివిధ దేవాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబు, వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ఈ పూజా కార్యక్రమాలు చేపట్టి, బీఆర్ఎస్ చేపట్టిన పథకాలతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. నాయకత్వం లేకున్నా కార్యకర్తలే పార్టీకి కొండంత అండగా నిలుస్తూ పాటు పడాల్సి న అవసరం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విజయమ్మ, బాబురావు, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, గౌని శ్రీను,బాబు, బ్రహ్మం, పునుగోటి రంగా, లక్ష్మీనర్సు, శ్రీను, రమేష్, వెంకన్న, నాగేశ్వరరావు, రామకృష్ణ చారిలు తదితరులు పాల్గొన్నారు.







# టార్గెట్‌కు అనుగుణంగా పనులు నిర్వహించాలి

మునగాల, ప్రభాతవార్త :



హరితహారంలో సిబ్బందికి ఇచ్చిన టార్గెట్ అనుగుణంగా మొక్కలు నాటి పనులు నిర్వ హించాలని డీపీవో యాదయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని బరాకత్‌గూడెంలో గురువారం నర్సరీని పరిశీలించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ .. తెలంగాణలో హరితహారం విజయ వంతానికి నర్సరీలు ఏర్పాటు చేశారని, ఆ మొక్కలను ఆరోగ్యవంతంగా పెంచి హరితహారంలో నాటే విధంగా చూడాల్సి న బాధ్యత గ్రామపంచాయతీ సిబ్బందిపై, ఉపాధి సిబ్బందిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా పనిచేసినట్లయితే హరితహారం విజయవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల వీరమ్మ, ఎంపీవో బోపాల్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన తదితరులు పాల్గొన్నారు.

# రూ.8లక్షలు సీజ్

నడిగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త:

వాహనాల తనఖీల్లో భాగంగా ఏలాంటి ఆధారాలు లేకుండా కారులో నగదు తరలిస్తుండగా గురువారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు. మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన డి.కొండ గంగయ్య రూ.8లక్షలు తీసుకెళ్లుతుండగా వాహనాలు తనిఖీ చేయడంతో పట్టుబడినట్లు ఎస్ఐ ఎం.ఏడుకొండల్ తెలిపారు. నగదు సంబందించిన ఆధారాలు చూపించకపోవడంతో స్వాధీనం పర్చుకుని ఫ్లయింగ్ స్క్వాడ్స్‌కు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

# సాగర్ నీటిని విడుదల చేయాలి

నడిగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త:

ప్రభుత్వం సాగర్ నీటిని మరో వారం రోజుల పాటు విడుదల చేసి రైతులు నష్టపోకుండా చూడాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ కోరారు. ఈనెల ఆఖరులో వరిపైర్లు కోయనున్నందున వారం రోజుల పాటు సాగర్ నీరు విడుదల చేస్తే వరిపైర్లు ఎండిపోకుండా కాపాడుకోవచ్చు అన్నారు. లేని పక్షంలో ఆరుగాలం కష్టించి పండించిన పంట ఎందుకు పనికి రాకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాలువ చివరి భూములకు నీరందక ఎండిపోయాయి అన్నారు. ప్రభుత్వం స్పందించి సాగర్ నీటిని విడుదల చేయాలన్నారు.

# పద్మావతి సమక్షంలో సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

చిలుకూరు, నవంబర్ 2 ప్రభాతవార్త ;

మండలకేంద్రంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో సర్పంచ్ నలబోలు సుజాత శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ వివిద పార్టీలకు చెందిన కారర్యకర్తలు గురువారం కోదాడ మాజీ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందరర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చెరారు. చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి కార్యకర్త సైనికుల్లా పని చెసి కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చెలా కృషి చేయ్యాయలనా న్నరు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేం ద్రబాబు, ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, ముత్తవరపు పాండురండారావు,బజ్జూరి వెంకట్‌రెడ్డి, కీత వెంకటేశ్వవర్లు, హనుమంతరావు, ఎడవెల్లి పుల్లారావు, కొడారు బాబు తదితరులున్నారు.



# ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసే బాధ్యత నాదే

**కట్టంగూర్, నవంబర్ 2, ప్రభాతవార్త**

నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. గురువారం ఆయన మండలంలోని భాస్కర్ల బాయి, పిట్టంపల్లి, ఇస్మాయిల్‌పల్లి, పామన్ గుండ్ల, ఎరసానిగూడెం, పరడ, నార గూడెం, ఈదులూరు, పందెనపల్లి తదితర గ్రామాల్లో జరిగిన ప్రజా ఆశీర్వద యాత్రలో ఆయన మాట్లాడారు.ఈసందర్భంగా వేముల వీరేశానికి ఆయా గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా ప్రజలకు వీరేశం విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీతోనే గ్రామాలు, రైతులు, అన్నిరంగాల ప్రజలు అభి




వృద్ధిని సాధిస్తారన్నారు. కాంగ్రెస్‌పార్టీ కార్య కర్తలు, అభిమానులు ఇంటింటికి తిరిగి ఆరు గ్యారంటీ పథకాలను వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2లక్షల రుణమాఫీ రైతులకు వస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియమ్మ అన్నారు. నవంబర్ 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు వేసి తనను గెలిపించాల్సిందిగా వీరేశం విజ్ఞప్తి చేశారు.

ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులకు ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు,కార్యకర్తలు హారతులు, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన వారు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారికి ఆయన పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, డిసిసి కార్యదర్శి మాద లింగస్వామి, అయిత గోని నారాయణ, కొమ్మనబోయిన సైదులు, కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే చిరుమర్తి**

**కట్టంగూర్, నవంబర్ 2 ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం రాత్రి మండలంలోని రామచంద్రాపురం, అయిటిపాములలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, చింతల సోమన్నలు విస్తృతంగా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసం చేసిన వ్యక్తికి డిపాజిట్ రాకుండా చేయాలి

## నా ప్రయాణం కోమటిరెడ్డి బ్రదర్స్‌తోనే - వేముల

**నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**

మన నాయకులు చెప్పిన విధంగా మోసం చేసిన వ్యక్తికి డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని , మన జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ వైబ్రేషన్ ఏ విధంగా ఉంటుందో చూపించాలని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు.గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శబరి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి బూత్‌నుండి కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఒక నుండి తన ప్రయాణం కోమటిరెడ్డి సోదరులతోనే అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటీలను అమలు చేస్తుందనే విషయాన్ని ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యేలా చూడాలని, నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మిస్తే 62 వేల ఎకరాలకు నీరు అందించగల సామర్థ్యం ఉన్నప్పటికీ ఈ పనిని ఎంతో నెమ్మదిగా చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిత్యం ప్రజలకోసమే తమ బ్రతుకులను అంకితం చేసిన కోమటిరెడ్డి సోదరుల సహకారంతో ముందు దానినే పూర్తి చేస్తామని ఆయన అన్నారు.కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ



కాపాడుకుంటూ పోటీ చేసేది మీరే అనుకుని అండగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.28 రోజులు కష్టపడి ఐదు సంవత్సరాల అభివృద్ధిని మన సొంతం చేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు.అనంతరం మండలంలోని చిన్నతుమ్మలగూడెం, ఏనుగులదోరి, ఔరవాణి, బెండల్‌పహాడ్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఆయన పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పార్టీ గెలుపుకు కృషి చేస్తామని ముక్తకంఠంతో అన్నారు.

## ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

**-ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాయి**

**-గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి**

**మోటకొండూర్,నవంబర్ 02, ప్రభాతవార్త :**



ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తుందని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. ఆమె గురువారం మండలంలోని ఆరేగూడెం, గిరబోయినగూడెం, మేడికుంటపల్లి, దిలావర్‌పూర్, ఇక్కుర్తి, మాటూర్, అమ్మనబోలు, పెద్దబాయి, శాఖంపల్లి, అబిద్‌నగర్, నిమ్మతోటబాయ్, హన్మానగర్ తదితర గ్రామాలలో గడపగడపకు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. కేసీఆర్ సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, జిల్లా నాయకులు కల్లూరి రామ్‌చంద్రారెడ్డి, చామల ఉదయ్ చందర్‌రెడ్డి, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీసీ ఇల్లందుల మల్లేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బోట్ల యాదయ్య, కో.ఆప్షన్ సభ్యుడు ఎం.బీ.బురాన్, సర్పంచ్‌లు చామకూర అమరేందర్‌రెడ్డి, స్వప్న స్టైలాబ్‌రెడ్డి, విజయ, మాధవి, పన్నాల బాయమ్మ, మంత్రి రాజు, వేముల పాండు, నర్మద, నాయకులు బైరోజు వెంకటాచారి, ఎగ్గిడి క్రిష్ణ, నర్సింగ్‌యాదవ్, విజయ్ చందర్, వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్‌తోనే నిజమైన నిజమైన అభివృద్ధి

**పలు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే చిరుమర్తి**

**నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**



ఇప్పటివరకు దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే నిజమైన అభివృద్ధి అని నికరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.గురువారం మండలంలోని గోపలాయిపల్లి, ఎనుగులదోరి,చౌడంపల్లి, నార్కట్‌పల్లి పట్టణ కేంద్రాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలతో మమేకమై వారిని బిఆర్ఎస్‌కు మద్దతునివ్వాలని పార్టీకి అండగా ఉండాలని కోరారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ ఇంటిమనిషిలా ఆనందంగా ఆహ్వానించి పూలమాలలతో స్వాగతించారు.ఆయా గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, మండల స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి - ఉషయ్య

**నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**


నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలు అమలుతోపాటు మన ప్రాంత అభివృద్ధికి వేముల వీరేశం ఆధ్వర్యంలో పూర్తి కృషి చేస్తారని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.గురువారం మండలంలోని ఏ.పి.లింగోటం గ్రామంలోని శివాలయంలో వేముల వీరేశం గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నట్టు సత్తయ్య,గ్రామ సర్పంచ్ నూకల శంకర్, చెర్వుగట్టు ఆలయ మాజీ డైరెక్టర్ గడ్డం పశుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడుచెరుకు నాగరాజు, గౌరవ అధ్యక్షుడు కోనేటి హనుమయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంతంగి జానయ్య, ఉపాధ్యక్షుడు సాగర్ల యాదయ్య, కార్యదర్శి షేక్ జాన్ సయ్యద్, కోశాధికారి దాసరి చిన్న రవి, యాదవ సంఘం చైర్మన్ పల్లగొర్ల లింగయ్య,పెద్దగొల్ల మేడబోయిన ఐలయ్య, మేడబోయిన అంజయ్య, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టిగుండ్ల రవి, నాయకులు మేడబోయిన కళ్యాణ్, మంగదుడ్ల పవన్, బండి మహేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా ఎక్సైజ్‌శాఖ పనిచేస్తుంది

**: జిల్లా ఎక్సైజ్ అధికారి బి.సంతోష్**

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:**



సాధారణ ఎన్నికలు తెంగాణ రాష్ట్ర శాసనసభ -2023 సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయుటకు ఎక్సైజ్‌శాఖ చాలా జాగ్రత్తతో పనిచేస్తుందని జిల్లా ఎక్సైజ్ అధికారి బి.సంతోష్ తెలిపారు. ఇట్టి విషయమై ప్రజలను మరింత అప్రమత్తం చేయుటకు కల్తీ మద్యం, అక్రమ మద్యం సరఫరా, నిల్వల గురించి ప్రజల నుండి ఫిర్యాదులు సమాచారం తీసుకొనుటకు ఎక్సైజ్‌శాఖ రాష్ట్ర స్థాయిలో టోల్‌ఫ్రీనెంబర్ 18004252523కు , నల్లగొండ జిల్లా పరిధిలో ఫిర్యాదులు సమాచారం తీసుకొనుటకు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కార్యాలయం నల్లగొండ నందు గల కంట్రోల్ రూంనెంబర్ 08682-224271కు కాల్ చేసి తెలుపవలసినదిగా కోరనైనది.

# 6 గ్యారంటి పథకం అమలుకు విస్తృత ప్రచారం చేయాలి

*నల్లగొండ అర్బన్, నవంబర్ 02, ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు బూత్ స్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని5వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీనివాస్ కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ఐక్యతతో పనిచేస్తూ ముందుకెళ్ళాలని సూచించారు. ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ అధ్యక్షులు రేఖల భద్రాద్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి గౌరవం లేదన్నారు. ఎమ్మెల్యే వైఖరి నచ్చకనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ అభిప్రాయాలను, సూచనలను వెల్లడించారు. 5వ వార్డు ఇంచార్జినల్లగొండ అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నల్లగొండ జెడ్పిటిసి వంగూరి



లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, సంజయ్, భగత్,వంశీ, పున్న వెంకన్న, జానయ్య, ఆనంద్, పున్న పవన్, వెంకన్న, నరేష్,రాము, సందీప్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:*

శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, పోటీ చేయు అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఎస్‌పి అపూర్వరావుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలోని 86 దేవరకొండ (ఎస్‌టి) నియోజవర్గంలో 308, 003 బెల్లంపల్లి(ఎస్‌సి), 87 నాగార్జునసాగర్ నియోజక వర్గంలో 299, 88 మిర్యాలగూడ నియోజక వర్గంలో 263, 92 నల్లగొండ నియోజకవర్గంలో 284, 93 మునుగోడు నియోజకవర్గంలో 3-7, 95 నకిరేకల్(ఎస్‌సి) నియోజకవర్గంలో 305, మొత్తంగా 1766 పోలింగ్ కేంద్రాలు 1271 లోకేషన్‌లలో ఏర్పాటు



చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజక వర్గంలో 5 చొప్పున ఆరు నియోజక వర్గాల్లో 30మహిళలు నిర్వహించే పోలింగ్ స్టేషన్‌లు, 30 మోడల్ పోలింగ్ స్టేషన్‌లు, ప్రతి నియోజకవర్గంలో ఒక దివ్యాంగులు నిర్వహించే పోలింగ్ స్టేషన్ మొత్తం 6 యువత నిర్వహించే పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవడం జరగిందని తెలిపారు. ఈనెల 3న నోటిఫికేషన్ విడుద ల, నామి నేషన్ల స్వీకరణ, 10వ తేదీ నామినేషన్ సమర్పించేందుకు ఆఖరు తేదీ అని, 13 నామినేషనల పరిశీలన, 15వ తేదీ వరకు అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్ , డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5 వ తేదీ వరకు అమలులో ఉంటాయని



తెలిపారు. నవంబర్ 30న పోలింగ్ ఆరు నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. కౌంటింగ్ డిసెంబర్ 3న ఉదయం 8గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత సమయంలోగా నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. ఓటు హక్కును ప్రభుత్వంచే జారీ చేయబడిన 12 రకాల గుర్తింపు కార్డుల ద్వారా ఉపయోగించుకోవచ్చని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లఘించినట్లయితే సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాల నిర్వహణకు అనుమతి కొరకు సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# కాంగ్రెస్‌లోకి ఆగని వలసల పర్వం

## -బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్న పలువురు నాయకులు

*దేవరకొండ ప్రభాతవార్త:*

దేవరకొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కారు దిగి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుంది. ఈ నెల ఆఖరులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో నేనావత్ బాలునాయక్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీకి దిగడంతో గత వారం రోజుల క్రితం నుండి బీఆర్ఎస్ పార్టీని వీడి పలువురు కీలక నేతలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు వారి అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లోకి చేరారు. తాజాగా గురువారం దేవరకొండ పట్టణంలో 8వ వార్డు కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో 100 మంది యాదవ కుటుంబాలు, అలాగే మండలంలోని పెద్ద తండా గ్రామ సర్పంచ్ రామావత్ పద్మ తూల్చా నాయక్‌తో పాటు ఉపసర్పంచ్ మోహన్, వార్డు సభ్యులు, మడమడక గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ కావటి ఆంజనేయులు, కర్నాటి పల్లి సర్పంచ్, ఆంగోత్ కాళీ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్



సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా బాలు నాయక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో అసంతృప్తితో విసుగు చెంది కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరిచేందుకు ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపడు తుండగా వచ్చే ఎన్నికలలో తమదే అధికారం అని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను ఓడించాలన్న కసితో కొంతమంది నేతలు హస్తం గూటికి చేరుతున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే

## -నాగభూషణం

*చింతపల్లి ప్రభాతవార్త:*

రాష్ట్రంలో దేశంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అన్నారు. చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు గురువారం మండల అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలు నాయక్ సమక్షంలో 150 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికీ పార్టీ కండువాను కప్పి బాలు నాయక్ పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో, దేశంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్వలాపల్లి ఉపసర్పంచ్ పొలాగోని శారదా వినోద్ గౌడ్, గజ్జల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త

# ఈనెల 5న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన బహిరంగ సభ

*నల్లగొండ అర్బన్, నవంబర్ 02, ప్రభాతవార్త:*



తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వర్మ మహాజన బహిరంగ సభ ఈనెల 5న నిర్వహించనున్నట్లు స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లోజు సత్య నారాయణ తెలిపారు. హైద్రాబాద్‌లోని ఉప్పల్ బగాయత్ విశ్వబ్రాహ్మణం ఆత్మగౌరవ భవన స్థలంలో ఈ మహాసభ నిర్వహించడం జరుగుతుందని విశ్వ బ్రాహ్మణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన బహిరంగ సభ కరపత్రాన్ని స్వర్ణకార సంఘం నాయులు గురువారం నల్లగొండ పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5న ఆదివారం రోజు మధ్యాహ్నం రెండు గంటలకు హైద్రాబాద్ ఉప్పల్ భగాయత్‌లోని తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. ఈ మహాజన బహిరంగ సభకు నల్లగొండ జిల్లా నుండి విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు రాచకొండ గిరి, హరిప్రసాద్, చంద్రశేఖర్, కన్యకంటి సత్యం, గోపి, రమేష్, విజయ్‌కుమార్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కుటుంబాల పెద్దన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్

*తిప్పర్తి, నవంబర్ 02, ప్రభాతవార్త:*



పేదింటి కుటుంబాలకు పెద్దన్న ఏ ఆపద వచ్చినా ఆదుకునే నాయకుడు ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ అన్నారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని కిన్నర రాము అనారోగ్యంతో చనిపోవడంతో అదేవిధంగా తిప్పలమ్మగూడెం మేడబోయిన పెద్దులమ్మ అనారోగ్యంతో చనిపోవడంతో ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విషయం తెలియజేయడంతో బద్దం సుదీర్ ద్వారా ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. సుధీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నలుమూలల ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించి ఆదుకునే ఏకైక నాయకుడు పేదల కొరకు నిరంతరం ఆపదలో సహాయ సహకారాలు అందించే నాయకుడు కోమటిరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి ఎంపి టిసి 1 పల్లె ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది మూలం ప్రశాంత్‌గౌడ్ సంఘం మండల అధ్యక్షులు తండు సతీష్ గౌడ్, యువజన నాయకులు మైనార్టీ జిల్లా కార్యదర్శి మహ్మద్ సలీం, జావిద్, నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు చింతకుంట్ల నాగరాజు, మేడబోయిన శివ యాదవ్, బిక్షం, శ్రీశైలం, పిచ్చయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో కమ్యూనిస్టు సభ్యులు ఉండాల్సిన అవసరం ఉన్నది

<u>*చిట్యాల,నవంబర్ 02, ప్రభాతవార్త:*</u>

చట్టసభలలో కమ్యూనిస్టులు ఉండాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో గురువారం స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన సిపిఎం నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పాలక పక్షాలు అవలభించే ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టడం కోసం కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కమ్యూనిస్టులు సభ్యులు శాసన సభల్లో లేకపోవడం వలన పేద ప్రజల గొంతు మూగబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీతో సిపిఎంకు సర్దుబాలు లేకపోతే నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడెం, నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గాలల్లో సిపిఎం అభ్యర్థులు పోటీ చేయడానికి సన్నద్ధమవుతుందని అన్నారు. ఈనెల మూడో తేదినాడు మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశానికి పార్టీ జిల్లా కమిటి సభ్యులు, మండల కమిటి సభ్యులు, గ్రామశాఖ కార్యదర్శులు, వివిధ ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు హాజరుకావాలని కోరారు. జిట్ట నగేష్



అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారిఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, జెల్లల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకటేశ్వర్లు, జిట్ట సరోజ, లూర్థుమారయ్య, వంటెపాక వెంకటేశ్వర్లు, అరూరి శ్రీను, చెరుకు పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలను తనికీ చేసిన జిల్లా విద్యాధికారి భిక్షపతి

<u>*చిట్యాల రూరల్,నవంబర్ 02, ప్రభాతవార్త:*</u>

చిట్యాల మండలంలోని పద్దకాపర్తి, వెలిమినేడు గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారం జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్ష పతి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సామార్థ్యాలను అంచనా వేయడంతో పాటు పెంచేందుకు సీస్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పిల్లలో దాగిఉన్న ప్రతిభను వీటి ద్వారా వెలికి తీయవచ్చని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేందుకుగాను లక్ష్య సాధనతో కూడిన ప్రణాళికతో ప్రత్యేక తరగ తులను నిర్వహించాలని హెచ్ఎంలకు సూచించారు. పదో తరగతి విద్యా ర్థులు నామినల్ రోల్స్ నేషనల్ ఐడి ప్రకారం ఎలాంటి తప్పిదాలు లేకుండా సరిచేయాలని చెప్పారు. విద్యార్థుల హాజరు శాతం ఎక్కువగా ఉండే లా ప్రోత్సహించాలని మధ్యాహ్న భోజనాన్ని మెను ప్రకారంగా రుచి కరమైన బోజనాన్ని అందించాలన్నారు. తరగతి గదిలోని విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి ప్రతిభాపాటాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠ్యాంశా లలో ఎలాంటి సందేహాలున్నా ఉపాధ్యాయుల ద్వారా వెంటనే నివృత్తి చేసుకొని పోటీ ప్రపంచంలో రాణించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఆయా పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## విద్యా ప్రమాణాలు తెలుసుకోవడానికి సర్వే

**చిట్యాల,నవంబర్ 02, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల స్థాయిని తెలుసుకోవడానికి నేడు నిర్వహంచబోయే రాష్ట్ర స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ ఎంతగానో ఉవయెాగవడుతుందని చిట్యాల మండల విద్యాశాఖ అధికారి కూకుంట్ల నరసింహ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల ఎంఆర్‌సి కార్యాలయంలో అచీవ్‌మెంట్ సర్వేపై పాఠశాల ఉపాధ్యాయులకు గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరీక్ష నిర్వ హణకు అందరూ ప్రధానోపాధ్యాయులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈపరీక్షలు ఇంగ్లీష్, మ్యాథ్స్, సబ్జెక్టులలో బబ్లింగ్ విధానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి మాస్ కాపియింగ్ పాల్పడకుండా సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న ఈసర్వేలో భాగంగా రాష్ట్రంలో కూడా నిర్వహించడం జరుగుతుందని పిల్లల్లో ఉన్న సామార్థ్యాన్ని తెలుసుకొని భవిష్యత్తులో విద్యావ్యవస్థలో తీసుకోవాల్సిన మార్పుల కోసం ఈసర్వే ఉపయోగపడుతుందని నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు కరుణాకర్‌రెడ్డి, బండకింది అంజిరెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

<u>*చిట్యాల రూరల్,నవంబర్ 02, ప్రభాతవార్త:*</u>




తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రాచకొండ ప్రవీణ్, జోగు ఇస్తారీ, అన్నెబోయిన నర్సింహ్మా, వాకిటి రాములు, జోగు జంగయ్య, జోగు స్వామి, అన్నెబోయిన లింగయ్యలు వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్, నాయకులు బండ అంజయ్య, దోర్నాల రామచంద్రం, అన్నెబోయిన రమేష్, కుక్కల శ్రీరాములు, రాచకొండ శ్రీనివాస్, చెరుకుస్వామి గౌడ్, నమ్ముల కిరణ్, జోగు శ్రీకాంత్, బడే రవి, చెరుకు రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్

<u>*డిండి, నవంబర్ 2 ప్రభాతవార్త*</u>

డిండి గ్రామపంచాయతీ నుంచి వార్డుసభ్యులు గడ్డమీది సాయి, చింతపల్లి నరేష్, వావిళ్ళ సలయ్యా, ముడావత్ కృష్ణలతోపాటు భారీఎత్తున యువకులు 50మంది కాంగ్రెస్‌పార్టీలో చేరారు. దేవరకొండ కా ంగ్రెస్‌పారీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో వారంతా కాంగ్రెస్‌పార్టీలో చేరు. ఈసంద ర్భంగా బాలునాయక్ వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేశ్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.






## వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు

<u>*కేతేపల్లి, నవంబర్ 02,ప్రభాతవార్త:*</u>



కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల పాడు బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో గురువారం ఉదయం నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంను భారీ మెజార్టీతో గెలిపించా లని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెరు మాళ్ళ శేఖర్, పిఎసిఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, నల్లగొండ జిల్లా కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట పుల్లయ్య, కేతేపల్లి మండల మాజీ జెడ్పిటిసి జటంగి వెంకట నర్సయ్య యాదవ్, ఉప్పలపాడు గ్రామ సర్పంచి గుర్రం శశికళ, తుంగతుర్తి గ్రామశాఖ అధ్యక్షులు సుమన్‌రెడ్డి, సీని యర్ నాయకులు మందటివెంకట్రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి కీర్తి వెంకన్న గౌడ్, గుతా మాధవరెడ్డి, మట్టి సాల్మన్, ఎంపిటిసి ఎడ్ల ప్రవీణ్, జాన్‌రెడ్డి, కొండ పాపయ్య, మండలాలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతి విద్యాసాగర్ క్షమాపణ చెప్పాలి

**మహ్మద్ వాజీద్**

<u>*చిట్యాల రూరల్,నవంబర్ 02, ప్రభాతవార్త:*</u>



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటి మాజీ చైర్మన్ నేతివిద్యాసాగర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ విభాగం మండల అద్యక్షులు మహ్మద్ వాజీద్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేతి విద్యాసాగర్ రాజకీయ విమర్శలు కాకుండా దళిత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వ్యక్తిగతంగా దూషించడాన్ని తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలుకూడా ఒక హుందాతనంతో ఉండాలి తప్పా వ్యక్తిగత దూషణలు ఉండకూడదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు కోయగూర నర్సింహ్మాగౌడ్, వార్డు సభ్యులు బుస్సు లింగస్వామి, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్ గౌడ్, మైనార్టీ విభాగం నాయకులు మహ్మద్ గాలీబ్, యువజన నాయకులు నమ్ముల అనిల్‌గౌడ్, పంతంగి ప్రణయ్, కాసర అశ్విన్ తదితరులు ఉన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా కొండల్

**చిలుకూరు, నవంబర్ 2 ప్రభాతవార్త ;** అక్టోబర్ 29,30వ తేదిలలో హైదరాబాద్ నగరంలో జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభలలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్య దర్శిగా మండలకేంద్రానికి చెందిన చేపూరి కొండల్ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్‌లో విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం నేటి యువత నిరుద్యోగులతో కలిసి పాలక వర్గాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తన నియామకం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



# సినీ గేయ రచయితగా రాణిస్తున్న మాథ్స్ రంగారావు మాస్టారు


హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 2
ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాథ్స్ రంగారావు మాస్టారు గేయ రచయితగా మారి సినిమాలకు పాటలు రాస్తూ సినీ రచయితగా రాణిస్తున్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో మాథ్స్ టీచర్‌గా పని చేసి ఎంతో మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్ది తాను బోధిస్తు న్న మాథ్స్ సబ్జక్ట్‌ను ఇంటి పేరుగా మార్చుకున్నారు ఉటూకూరి రంగారావు మాస్టారు. 20 సంవత్సరాలకుపైగా హుజూర్‌నగర్ ప్రాంతంలో మాథ్స్ టీ చర్‌గా పని చేస్తూనే విద్యార్థుల కోసం రాజా ట్యూషన్ సెంటర్‌ను సైతం ఆయన నడిపారు. గత కొంతకాలంగా హైద్రాబాద్‌లో ఒక ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పని చేస్తూనే



సినిమాలకు గేయాలు రాస్తూ రాణిస్తున్నారు. విడుదలకు సిద్ధంగా ఉన్న ఆదిపర్వం, సదా మీతోనే జిందగీ అనే కొత్త సినిమాల కు ఆయన పాటలు రాశారు. ఈ సినిమాలు త్వరలో రిలీజ్ కానున్నాయి. కవిశేఖర బిరుదు ఉన్న మాథ్స్ రంగారావు మాస్టారు 350కిపైగా రచనలు కూడా చేశారు. గణితం, వేద గణితం, తార్కిక శాస్త్రంలో ప్రావీణ్యంతోపాటు ఆయన మరోవైపు రచయితగా పేరుగాంచారు. రాబోయే కాలంలో ఇంకా కొన్ని సినిమాలకు గేయాలు రాసే పనిలో ఆయన ఉన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతానికి చెందిన రంగారావు మాస్టారు సినీ రంగంలో రచయితగా పేరు తెచ్చు కోవడంతో హుజూర్‌నగర్ ప్రాంత వాసులు, ఆయన వద్ద విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు, మిత్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్‌లో ఇంకా మంచి మంచి సినిమాలకు పాటలు రాసి మంచి పేరు తెచ్చుకోవాలని వారు కోరుకుంటున్నారు.

## హస్తం పార్టీవైపు పరుగులు తీస్తున్న ప్రజాప్రతినిధులు, ప్రజలు



వలిగొండ ప్రభాతవార్త:

హస్తం పార్టీ వైపు ప్రజాప్రతినిధులు, ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై విరక్తి చెంది పరుగుల తీస్తూ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆయన నివాసంలో భువనగిరి 32 వార్డు కౌన్సిలర్ నరాల జంగయ్య తన అనుచరులతో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా వలిగొండ పద్మశాలి సంఘం నాయకులు, సంఘ సభ్యులు, పద్మశాలీలు సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. వైస్ ఎంపీపీ బోతరాజు ఉమ బాలనర్సింహ, బీఆర్ఎస్‌ను వీడి కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధాల హామీలు నమ్మక కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే ఇచ్చిన 6 హామీలను వెంటనే అమలు పరుస్తామని అన్నారు. భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ గెలుపుకై విస్తృతంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి నాకు అవకాశం కల్పిస్తే భువనగిరిని ఏ విధంగా అభివృద్ధి చేస్తానో అని అన్నారు. పట్టణంలో 1వ వార్డు మెంబర్ ఎక్కలదేవి ప్రమీల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, ఎంపీపీ నూతి రమేష్ రాజు, బత్తిని సహదేవ్, లింగయ్య, ఎమ్మె మల్లేశం, రాపోలు శ్రీనివాస్, కాసుల వెంకన్న, కొండూరు సాయి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కుంభం ప్రచార రథాలు సిద్ధం



వలిగొండ ప్రభాతవార్త:

ప్రచారంలో దూసుకెళ్లేందుకు, ప్రజల గుండెల్లో గుర్తుండిపోయే విధంగా, ఆకర్షణీయంగా సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిల ఫోటోలతో మూడు రంగులతో హస్తం గుర్తు ప్రకాశించే విధంగా తయారు చేసిన వాహనాలు సిద్ధం అయ్యాయి. ప్రచారంలో భాగంగా ఊరు, ఊరు తిరిగేందుకు 6 గ్యారంటీలను ప్రజలకు వివరించేందుకు సిద్ధం అయ్యాయి. కళాకారులు దూమ్ దామ్ నిర్వహించేందుకు ప్రత్యేక రథాలను ఏర్పాటు చేశారు.

## ఎన్నికల్లో లబ్ధి కోసమే బీసీల జపం

-బీసీల పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ కులగణన చేపట్టాలి

-చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూరు, ప్రభాతవార్త:

ఎన్నికల లబ్ధి కోసమే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు బీసీల జపం చేస్తున్నాయని, బీసీల పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైన బీసీల కులగణన లెక్కలు తేల్చాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మోత్కూరులో పత్రిక ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ.. అరుదైన పక్షి, జంతు జాతులను రక్షించేందుకు వాటి లెక్కలు తీస్తున్న ప్రభుత్వాలు, దేశ జనాభాలో సగం కన్న ఎక్కువగా ఉన్న బీసీ జనాభా లెక్కలు తీయడానికి ప్రభుత్వాలు ఎందుకు వెనుకాడుతున్నాయని ప్రశ్నించారు. దేశంలో బీసీ జనాభా ఎంత ఉందో తెలుసుకునేందుకు నేటికీ బ్రిటిష్ పాలకులు చేపట్టిన జనాభా లెక్కలనే ప్రామాణికంగా కొనసాగిస్తున్నారని అన్నారు. ఫలితంగా సామాజికంగా, ఆర్థికంగా, వెనకబడిన బీసీ వర్గాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను బయట పెట్టాలని, అప్పుడే సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాందేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్, జిల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మత్తు పదార్థాల నిల్వలపై వెరిట్‌యాప్ ద్వారా సమాచారం ఇవ్వండి

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు ఆబ్కారి శాఖ ఆధ్వర్యంలో కల్తీ మద్యాన్ని గుర్తించుటకు వెరిట్ యాప్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించుటకు, అక్రమ మద్యం గుడుంబా, గంజాయి, ఇతర మత్తు పదార్థాల గురించి ఫిర్యాదు చేయుటకు టోల్ ఫ్రీ నెంబ.18004252523కు ఫిర్యాదు చేయాలని ప్రజలను మోత్కూరు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ గురువారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ప్రజలను కోరారు.

## రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలకు ఎంపిక



మోత్కూర్, ప్రభాతవార్త:

67వ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పాఠశాలల కరాటే పోటీలు నవంబర్ 1వ తేదీన నల్లగొండ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలను నల్లగొండ జిల్లా డీఈఓ బి.భిక్షపతి ప్రారంభించారు. ఈ పోటీలకు మోత్కూర్ పట్టణానికి చెందిన 17 సంవత్సరాల లోపు బాలికల విభాగం 52 కేజీల విభాగంలో కనుక సిరి చందన ప్రథమ స్థానం సాధించింది. అలాగే 19 సంవత్సరాలలోపు బాలుర విభాగంలో 71 కేజీల విభాగంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థి ఊరుపచ్చగిరి ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారని సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ తెలిపారు. రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ వాసుదేవరావు, కే.నర్సిరెడ్డి, ఇందిరా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఇన్‌స్పెక్టర్ కనుక రాజు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి మండలం గౌస్ కొండ గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు వాకిటి జంగారేవ్డ్డి ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పకీరు లావణ్య దేవేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వాకిటి బాల్ రెడ్డి, దోసపాటి కృష్ణ, కొయ్యడి నరసింహ, బాలరాజ్, లింగాల శంకర్, ఉషయ్య, యుద్ధం రెడ్డి, భాను, శ్రీను, వెంకటేష్, యాదయ్య తదితరులు ఉన్నారు. వీరికి బీఆర్ఎస్ గ్రామ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అవకాశవాదులను, బీజేపీని ఓడించండి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ




భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

రాజకీయాలలో ప్రజలను మోసం చేస్తూ, మభ్యపెడుతూ భారాలు మోపుతున్న ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్న అవకాశవాదులను, బీజేపీని ఓడించి సిపిఎం, వామపక్ష, లౌకిక, సామాజిక శక్తులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కోదండరామిరెడ్డి కమిటీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రరెడ్డి అధ్యక్షతన జరిగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో అనేక వాగ్దానాలు చేసి, వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజలందరూ ఆలోచించి ఈ ఎన్నికల్లో సీపీఎం, లౌకిక శక్తులను గెలిపించాలని నర్సింహ్మ కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, కోట రమేష్, బొడ్డు కిషన్, కలుకూరి బిక్షపతి, పత్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేపసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జింకల శ్యాంసుందర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం పెద్దతండ, పల్లెపహాడ్, చిన్నలక్ష్మాపురం, తుర్కపల్లి, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు నాణ్యమైన వడ్లను అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవవోలు ఉమారాణి, దివ్య, తిరుమలరావు, పిఎసిఎస్ ఉద్యోగులు బోరెడ్డి జనార్ధన్, నారా రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కేదారి దంపతుల చేరికతో రాజాపేటలో కాంగ్రెస్‌కు మరింత బలం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రానికి చెందిన స్వాతి చికెన్ సెంటర్ కేదారి నమిలే కేదారి నరసమ్మ గౌడ్ దంపతులు తన అనుచరులు, వైఎస్ఆర్‌టిపి మండలాధ్యక్షుడు రంగాల శీను, సింగల్ విండో మాజీ డైరెక్టర్ సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 200 మందితో కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకర్గం అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కేదారి నరసమ్మ దంపతుల చేరికతో రాజాపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యిందని, మండలంఓల కూడా కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని శక్తిగా మారిపోయిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కేదారి నర్సమ్మ దంపతులు రాజాపేటలో చేస్తున్న సేవ కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని, అజాతశత్రువు అయిన ఆ దంపతులు రాజాపేటలో చేస్తున్న సేవ కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని, అజాతశత్రువు అయిన ఆ దంపతులు పార్టీలో చేరడం సంతోష తగ్గ, గర్వించదగిన విషయం అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది

### -ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత

**రాజాపేట ప్రభాతవార్త:**



ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పేద ప్రజలతో పాటు అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత అన్నారు. రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో గడప గడపకు బొట్టు పెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6 గ్యారెంటీలను, ఎన్నికల మేనిఫెస్టో గ్రామస్తులకు వివరించుకుంటూ బొట్టు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మసిరెడ్డి సురేందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాల్ద శ్రీకాంత్, మార్ల సిద్దేశ్వర, మల్లేశం, పుట్ట శేఖర్, కొత్త మల్లయ్య, ముక్క లక్ష్మయ్య, యువజన నాయకులు, విజయకృష్ణ, మహేష్, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో బిజెపి నాయకుల సంబరాలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పడాల శ్రీనివాస్‌కు ఆలేరు బిజెపి అభ్యర్థిగా టికెట్ రావడంతో తుర్కపల్లి మండల నాయకులు మండల చౌరస్తాలో భాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మినారాయణ గౌడ్, సర్పంచ్ పడాలా వనిత శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పెండెం నరసింహులు, మాజీ సర్పంచ్ గోనే స్వరూపా కృష్ణమూర్తి, అకుల సైదులు, నరేందర్ నాయక్, ఆకుల రమేష్, ఆకుల చిన్న, గొర్ల రామచంద్రం, తోటి లచ్చయ్య, గుండెబోయిన మల్లయ్య, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రచార రథాన్ని ప్రారంభించిన నాయకులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని శ్రీ మదన దుర్గమ్మతల్లి దేవాలయం వద్ద ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచార రథాన్ని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, కోమటిరెడ్డి సంతోష్ భాస్కర్‌రెడ్డి, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్రెడ్డి, జిల్లా ఆక్సిటివ్ మెంబర్ దొంకెన వెంకటేష్, మండల ఓబీసీ అధ్యక్షుడు రామగొని వెంకటేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్యా రాజారాం, జిల్లా యూత్ కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి వల్లపు రమేష్, ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మన్నే మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లేష్, ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సువర్ణ సిమెంట్స్‌లో ప్రమాదం, ఒకరి మృతి

**మేళ్ళచెరువు నవంబర్ 2 ప్రభాతవార్త**

స్థానిక కీర్తి ఇండస్ట్రీయస్ సువర్ణ సిమెంట్ పరిశ్రమలో గురువారం జరిగిన ప్రమాదంలో కంపెనీ ఉద్యోగి మన్నె సుబ్బారావు (58) మృతిచెందాడని ఎస్ఐసురేష్ యాదవ్ తెలిపారు. కోల్ మిల్ ఏరియాలో సుబ్బారావు పని చేస్తుండగా డోజర్ నడుపుతున్న భూక్య నగేష్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపి సుబ్బారావును ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలైన సుబ్బారావు మృతి చెందాడని మృతునికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

# ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త**



ఎన్నికల నియమావళిలో భాగంగా జిల్లా, నియోజకవర్గ సరిహద్దుల్లో పోలీసలు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. మండల పరిధిలో హుజూర్‌నగర్, హుజూర్‌నగర్ నియోజకవర్గమైన చిల్లేపల్లి టోల్‌గేట్ వద్ద కేంద్ర బలగాలతో ప్రత్యేక పోస్ట్ ఏర్పాటు చేశారు. ప్రతినిత్యం నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సిసి కెమెరాలు ఏరాప్టు చేసి డేగ కళ్లతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**భువనగిరి ప్రభాతవార్త:**

బొల్లెపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ పైళ్ల శేఖర్ రెడ్డి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోద శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 150 కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బోల్లేపల్లి గ్రామ సర్పంచ్ బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొల్పుల అమరేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, సందెల సుధాకర్, నీల ఓంప్రకాస్ గౌడ్, చందుపట్ల మాజీ సింగిల్విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బాగాని వెంకట్ గౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, అతికం లక్ష్మినారాయణ, ఎడ్ల సత్తిరెడ్డి, జక్క రాగవేందర్ రెడ్డి, చిందం మల్లికార్జున్, ర్యాకెల శ్రీనివాస్, జడల యాషీల్, మూలే నాగేంద్రబాబు, కంకల మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం: ఎన్నికల అధికారి, ఆర్డీఓ చెన్నయ్య

## ఈనెల 3 నుండి 10 వరకు నామినేషన్ల స్వీకరణ

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 2 ప్రభాతవార్త*

నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుందని మిర్యాలగూడ అర్డీఓ, ఎన్నికల అధికారి చెన్నయ్య తెలిపారు. గురువారం అయన విలేకర్లతో మాట్లాడుతూ నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకి సర్వం సిద్ధం చేశామన్నారు. 3 నుండి 10 వరకు పోటీ చేసే అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. పార్టీల ప్రతినిధులకు పార్టీ గుర్తులు కేటాయించి ఇతర అభ్యర్థులకు ఈసి గుర్తించిన గుర్తులు కేటాయిస్తామన్నారు. అభ్యర్థులతో పాటు వారిని అమోదించే వారు నియోజకవర్గం పరిధిలో ఓటుహక్కు కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ ఫారం పూర్తిగా నింపి ధృవీకరణ పత్రాలు జతపరడంతో పాటు అన్ని అంశాలను పూర్తిగా నింపాలని కోరారు. మిర్యాలగూడ డిఎస్పి పి.వెంకటగిరి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలను అభ్యర్థులు ఖచ్చితంగా పాటించాలన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎన్నికల సిబ్బంది విధులకు, పోలీసుల డ్యూటీకి అటంకం కలిగిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



ఓటర్ల భద్రతతో పాటు, ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేసేందుకు స్థానిక పోలీసులతో పాటు 3 కంపెనీల కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 263 పోలింగ్ స్టేషన్లు ఉండగా వాటిలో 41 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్‌గా గుర్తించామన్నారు. ఎన్నికల ప్రక్రియ జయప్రదం కోసం మూడు కంపెనీల కేంద్రం బలగాలు అందుబాటులో ఉంచామన్నారు.

# డిసిఎంఎస్ ఛైర్మన్‌గా నారాయణరెడ్డి

*మిర్యాలగూడ, నవంబర్ 2 ప్రభాతవార్త*

డిసిఎంఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్‌గా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన దుర్గంపూడి నారాయణరెడ్డిని నియమిస్తూ డిపిఓ ఉత్తర్వులు జారీ చేశారు. కొద్ది కాలం క్రితం ఈ పోస్టులో సూర్యాపేట జిల్లాకు చెందిన వట్టే జానయ్యయాదవ్ ఉండగా నారాయణరెడ్డి వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించేవారు. కాగా మంత్రి జగదీష్‌రెడ్డితో వట్టే జానయ్యకు విబేధాలు ఏర్పడడంతో అతన్ని పదవి నుండి,, పార్టీ నుండి సస్పెండ్ చేశారు. అయన స్థానంలో ఇప్పటి వరకు వైస్‌చైర్మన్‌గా ఉన్న నారాయణరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు డిసిఎంఎస్ జిల్లా మేనేజర్ మురళి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి జగదీష్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.



పలువురు అభినందనలు: టిసిఎంఎస్ చైర్మన్‌గా బాధ్యత చేపట్టిన దుర్గంపూడి నారాయణరెడ్డిని గురువారం పలువురు అభినందించారు. వారిలో బిఅర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎఎంసి వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అంగోతు హాతిరాం, రూపావత్ దత్తునాయక్ తదితరులున్నారు.

# మిర్యాలగూడను అదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

## -ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, నవంబర్ 2 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణాన్ని సమగ్రాభివృద్ధి చేసి అదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని మిర్యాలగూడ బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గాంధీనగర్‌లోని కనకదుర్గ అమ్మవారి అలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని విద్యానగర్, తాళ్లగడ్డ, చైతన్యనగర్ ప్రాంతాల్లో ప్రగతియాత్ర నిర్వహించారు. పట్టణం మరింత అభివృద్ధి జరగాలంటే తిరిగి బిఅర్ఎస్‌కే ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం భాస్కర్‌రావుకు మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా



కోటేశ్వర్‌రావు(విష్ణు), బిఅర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఉబ్బపల్లి మధు, పట్టణ ప్రధానకార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మిభార్గవ్, ఉబ్బపల్లి వెంకమ్మసోములు, బంటు రమేష్, బాసాని అలివేలుగిరి, బిఅర్ఎస్ నాయకులు పూనాటి లక్ష్మినారాయణ, ధైద సోముసుందర్, గొంగిడి సైదిరెడ్డి, అల్లాని రమేష్, రేపాల రమేష్, బంటు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి లింగయ్య గెలుపుకై ప్రత్యేక పూజలు

*కేతేపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త:*



ఇప్పలగూడెం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపుకై గ్రామ సర్పంచ్ దేవరకొండ వీరయ్య, ఉప సర్పంచ్ పట్టేటి శేఖర్, గ్రామ రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం చేయడం మొదలు పెట్టడంతో పాటు ఈ కాం ్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షులు మట్టిపల్లి వినోద్, వంటల చేతన్,రావుల నాగయ్య, ఎర్ర లింగయ్య సంధ్య, లింగయ్య, మేఖల శ్రీహరి, మేఖల అంజయ్య, పట్టేటి బక్కయ్య, మొదాల వెంకన్న, పట్టేటి శంకర్, మర్రి క్రిష్ణ, సాయి సందీప్,బన్నీ, మహేష్, సుమారు 200 వందల మందితో ఇంటింటి ప్రచారం చేయడంనన జరిగింది.

# అధార్ అదీకృత పనులను వెంటనే పూర్తి చేయాలి

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త*



ఉపాధి హామీ పథకం పనుల్లో పనిచేసే కూలీలకు సంబంధించిన అధార్ అధీకృథ పనులతో పాటు ఎన్‌పిసిఐ మ్యాపింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని మిర్యా లగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో 25మందికి తగ్గకుండా ఉపాధి హామీ పనులు చేయించాలని, నర్సరీ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను చేసుకోవడంతో పాటు పంచాయతీలో నాటిన అన్ని మొక్కలు సంరక్షణ కొరకు వాచర్‌ని వెంటనే నియమించాలన్నారు. క్షేత్ర సహాయకులు,స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఉపాధి హామీ పనులను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఎపిఓ,ఈసి కళావతి, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# శాంతిభద్రతల కోసమే ఐటిబిపి జవాన్ల కవాతు

*పెద్దఅడిశర్లపల్లి,నవంబర్02,(ప్రభాతవార్త:*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల్లో బందోబస్తులో భాగంగా గురువారం నాడు మండలంలోని సమస్యత్మక గ్రామాలల్లో ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే పోలీసులు, ఐటిబిపి (ఇండో టిబెట్ బార్డర్ పాలీస్‌ల) జవాన్లతో కవాతు నిర్వహిస్తున్నట్లు కొండమల్లేపల్లి సీఐ రాఘవేందర్‌రెడ్డి,ఎస్ఐ రంజిత్‌రెడ్డిలు తెలిపారు,100 మంది జవాన్లతో గ్రామలలోని ప్రధాన వీదుల గుండా కవాతు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ శాంతి భద్రతకు విఘాతం కలగకుండా గ్రా మాలల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఓటర్లు ప్రశా ం త వాతావరణలో తమ ఓటు హక్కును కోం ారు,ఈయన వెంట ఎఎ స్సైలు మహమ్మద్ మోహిద్దిన్,సక్రునాయక్,పోలీసులు శేఖర్,లింగయ్య,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఅర్ఎస్‌లో చేరికలు

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలో 200మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఅర్ఎస్‌లో చేరారు. గురువారం పట్టణంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో 1వ వార్డు ఇంచార్జి పూనాటి లక్ష్మినారారయణ అధ్వర్యంలో కాంగ్రెస్ ఓబిసిసెల్ పట్టణ అధ్యక్షుడు కోల రామస్వామి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులు 200మందితో బిఅర్ఎస్‌లో చేరారు. బిఅర్ఎస్‌లో చేరిన వారందరికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు గులాభి కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ కెసిఅర్ ప్రభుత్వం నేతృత్వంలో మిర్యాలగూడలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అకర్షితులై బిఅర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఅర్ఎస్ శ్రేణులున్నారు.

# ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా కవాతు

*మిర్యాలగూడ క్రైం,నవంబర్ 2 ప్రభాతవార్త*



ఎన్నికల బందోబస్తులో భాగంగా మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో గురువారం మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. ఈ డిఎ స్‌పి మా ట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సం ఘటనలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కానీ, వస్తువులుగాని కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐ నర్సింహులున్నారు.

# సర్వారం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూనికల తనిఖీలు

మోతె, నవంబర్ 2, ప్రభాతవార్త:

సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకారం పరపతి సంఘం ఆధ్వర్యంలో ఉర్లుగొండ, తుమ్మగూడెం, నేరడవాయి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గురువారం జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు తన ఉద్యోగ సిబ్బందితో కలిసి ఎలక్ట్రానిక్ కాంటాలను తనిఖీ చేసి ఎలక్ట్రానిక్ కాంటాల్లో దాన్యం బస్తాలు పెట్టి తూకాలను పరిశీలించారు. అనంతరం కాంటాలకు స్టాంపింగ్ మార్కు వేశారు. ఈ సందర్భంగా జిల్లా అదికారి మాట్లాడుతూ రైతులు పండించిన పంట దాన్యంను కొనుగోలు చేస్తున్న క్రమంలో వారికి ధాన్యం కాంటాలపై అవగాహణ కల్పించాలని సహకార బ్యాంక్ సిబ్బందిని కోరారు. రైతులు తమ ధాన్యం బస్తాలు తూకం వేస్తున్నప్పుడు తూకాలను పరిశీలించాలన్నారు. తూనికల కొలతల్లో ఎలాంటి మార్పులు, హెచ్చు



తగ్గులు వస్తే తమకు పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ సీఈఒ దోసపాటి ఉపేందర్, చంటి, హేమేందర్, రైతులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

పెన్‌పహాడ్, నవంబర్ 2, ప్రభాతవార్త:

ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే సూర్యాపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బిజెపి సూర్యాపేట అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ప్రజాసంగ్రామ ప్రచార యాత్రలో బాగంగా మండల పరిధిలోని మాచారం, దూపహాడ్, జల్మాల కుంట, న్యూ బంజారా హిల్స్, అనంతారం, అన్నారం బ్రిడ్జి, నాగులపాటి అన్నారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మోసపూరిత ఆర్ఎస్ పార్టీని ఓడించాలని నిరుద్యోగులకు ఉపాది కల్పించడంలో గృహలక్ష్మి ఇల్లు అందించడంలో దళిత బందు బీసీ బందు అమలు చేయడంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని కేంద్ర సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర నిదులను వాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను ప్రచారం చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా



ఫలమైందన్నారు. తనకు ఒక అవకాశం ఇస్తే సూర్యాపేటకు రైల్వే లైన్ తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేందర్, మండల అధ్యక్షులు పోకల రాములు, మండల ఇంచార్జి పోకల వెంకటేశ్వర్లు, మండల మహిళా అద్యక్షులు మామిడి సంధ్య, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మదు, తదితరులు పాల్గొన్నారు.

# తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

నూతనకల్, నవంబర్ 2, ప్రభాతవార్త:



తూకాల్లో మోసాలకు పాల్పడితే తగిన చర్యలు తీసకుంటామని జిల్లా తునికలు కొలతల శాఖ అదికారి వెంకటేశ్వర్లు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన కాంటాలను గురువారం మండల కేంద్రంలోని పీఎస్ఎస్ బ్యాంకులో పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ తాము పరిశీలించిన కాంటాలనే నిర్వాహకులు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# భువనగిరి డివిజన్ ఎస్సీ, ఎస్టీ అడిషనల్ సెక్రటరీగా మంచాల లింగస్వామి

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఎన్నికలు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం, ఎస్వి హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించారు. రాజాపేటోల ఇంజ మహేష్ వివరాలు తెలుపుతూ ఎస్సీ, ఎస్టీ భువనగిరి డివిజన్, అడిషనల్ సెక్రటరీగా మంచాల లింగస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంఈఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఇంజ మహేష్ మాదిగ ఆధ్వర్యంలో శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు సగ్గ బాబురావు, ముక్క శ్రీనివాస్, యాకూబ్ స్వామి, గూడూరు స్వామి తదితరులు పాల్గొన్నారు. మంచాల లింగస్వామి మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బీఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం

పెన్‌పహాడ్, నవంబర్ 2, ప్రభాతవార్త:



బీఎస్పీ పార్టీతోనే బహుజనులకు రాజ్యాధికారం చేకూరుతుందని బీఎస్పీ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి ఒట్టే జానయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం మాచారం దూపహాడ్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఏండ్లు గడిచిన 90 శాతం ఉన్న బీసీలు బీసీలుగానే ఉన్నారని ఒక్కశాతం ఉన్న బీసీలు బహుజనులకు రాజ్యాధికారం అందించకుండా పరిపాల సాగిస్తున్నారని ఈ దొరల పరిపాలన అంతం కావాలంటే రానున్న ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

# తృటిలో తప్పిన ప్రమాదం

కొండమల్లేపల్లి 02 ప్రభాతవార్త



మండల పరిధిలోని పెళ్లి పాకల గ్రామపంచాయతీ సమీపంలో నేరేడుగుమ్మ మండలం వైజాగ్ కాలనీ నుండి హైదరాబాద్‌కు వెళ్తుండగా బుధవారం తెల్లవారుజామున పెళ్లిపాకల మూల మలుపు వద్ద ఉన్న కల్వర్టుకు కారు ఢీకొట్టడంతో షార్ట్ సర్క్యూట్‌తో కారులో మంటలు చెలరేగాయి. కారులో ఉన్న నలుగురు అబ్బాయిలు ఇద్దరు అమ్మాయిలు కారు నుండి కిందికి దిగి ప్రమాదం నుండి తప్పించుకున్నారు. కారు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి కూడా ఏలాంటి ప్రమాదం జరగలేదు. కారు డ్రైవర్ గుండా వంశీకృష్ణ హైదరబాద్‌లోని ఎల్బీనగర్ వాసిగా గుర్తించినట్లు అదేవిధంగా మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉందని వారిపై కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.




# డాక్టరేట్ సాధించిన మండలవాసి షేక్ హుస్సేన్

పెన్‌పహాడ్, నవంబర్ 2, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్‌కు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ అవార్డు పురస్కారం దక్కింది. తెలుగులో ముస్లింసాహిత్యం, ముస్లింవాద సాహిత్యం, సమగ్ర అధ్యయనం అనే అంశంపై ప్రొ.ఎన్ఆర్ వెంకటేశం పర్యవేక్షణలో సమర్పించిన సిద్ధాంతగ్రంథానికి గాను ఈ డాక్టరేట్ లభించింది. కాగా షేక్ హుస్సేన్ రాష్ట్ర గవర్నర్ ఓయూ విశ్వవిద్యాలయ చాన్సులర్ తమిళిసై సౌందర్య రాజన్ అధ్యక్షతన ఉపాధ్యక్షులు ప్రొపెసర్ దండెబోయిన రవీందర్, అమోరికాకు చెందిన అడోబ్ కంపెనీ ఈఈఓ పద్మశ్రీ డా. శంతను నారాయణల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. మండలంలో తొలిసారిగా తెలుగులో డాక్టరేట్ సాధించిన వ్యక్తిగా హుస్సేన్ నిలిచారు.

# బీఆర్ఎస్ నాయకుని మృతి పట్ల మంత్రి సంతాపం

పెన్‌పహాడ్, నవంబర్ 2, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సద్దల యాదగిరి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై బుధవారం మృతి చెందగా ఆయన మృతి పట్ల రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గురువారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ దొంగరి సుధాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పోలీసుల ఎన్నికల మార్చ్

పెన్‌పహాడ్, నవంబర్ 2, ప్రభాతవార్త:

ఈ నెలలో జరగనున్న శాసన సభ ఎన్నికల సందర్భంగా కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలు గురువారం రూరల్ సీఐ అశోక్, స్తానిక ఎస్ఐ నర్సింగ్ వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని లింగాల, పెన్‌పహాడ్ గ్రామాల్లో మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఎన్నికలు కోడ్ అమలులో ఉన్నందున కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



# శాసనసభ ఎన్నికలలో కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించండి

## -ఏఐటీయూసీ ఆలేరు నియోజకవర్గ సమావేశంలో గోదా శ్రీరాములు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. గురువారం ఏఐటీయూసీ ఆలేరు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం సీపీఐ యాదగిరిగుట్ట కార్యాలయం ఆవరణంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరెటి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడతూ .. ఏఐటీయూసీ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసి అనేక చట్టాలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒడిస్సా రాష్ట్రంలో 70 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేశారని, అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.




అందరికి ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని, కనీస వేతనం ప్రతి కార్మికుడికి నెలకు రూ.2600 ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డీ.ఇమ్రాన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్ళెం కృష్ణ, సీపీఐ యాదగిరిగుట్ట బొమ్మలరామారం మండలం కార్యదర్శులు జిల్లా జానకిరాములు, అన్నెమైన వెంకటేష్, నాయకులు కాలేపల్లి మహేందర్, పేరబోయిన బండార సాముల శోభన్‌బాబు, పల్లె ఎనివాస్ దాసరి లక్ష్మయ్య, పెరబోయిన స్వామి, ఎర్ర సిమోన్, మూల పోచయ్య, ఎర్రు శ్రీను,టంటం, సాయినాథ్, అండాలు, ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరిన మల్లాపురం గ్రామ యువత

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ యువత గురువారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి 100 మంది టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంత్రి భిక్షపతి, కురుమ, మాజీ మేస్త్రీ సంఘం అధ్యక్షుడు బరిగే ఉప్పలయ్య మాట్లాడుతూ .. తెలంగాణ అభివృద్ధి కేసిఆర్ వల్లనే సాధ్యం అయ్యిందని, యాదాద్రి పునఃనిర్మాణం కేసిఆర్ వల్లనేనని కొనియాడారు. ఆలేరు అభివృద్ధిలో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పాత్ర కీలకమైనదని, మల్లాపూర్ గ్రామ అభివృద్ధి సర్పర్ కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో నేను సైతం భాగస్వామ్యం అయితానని పార్టీలోకి రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కర్రే బీరు మల్లయ్య, దేవరుప్పల నరేందర్, టీఆర్ఎస్ గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ ఇండ్ల ప్రసాద్, డీ.కృష్ణ, సిద్దులు, ఇండ్ల రమేష్, వార్డు సభ్యులు జిన్నా బాలయ్య, భాస్కర్,





సత్యనారాయణ, నాగరాజు, శేఖర్, మధు, రాము, దినేష్‌రెడ్డి,కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కుంభం అనిల్ ఆధ్వర్యంలో మైనార్టీ మహిళలు, యువకులు కాంగ్రెస్‌లో చేరిక

*భువనగిరి ప్రభాతవార్త:*

30,31వ వార్డు నుండి పహాడీ నగర్ బంజారాహిల్స్ నుండి దాదాపు 400 మంది యువతీ, యువకులు కుంభం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 30వ వార్డు నుండి ఇష్రోత్ జహా ఉమెన్ రైట్స్ యాదాద్రి జిల్లా అధ్యక్షురాలు భారీ ఎత్తున మహిళలతో కుంభం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చేరారు. 31వ వార్డు బంజారాహిల్స్ నుండి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి జలీల్ ఆధ్వర్యంలో మైనార్టీ యువకులు భారీగా కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..మైనార్టీలకు టిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని మైనార్టీలకు మోసం చేసిందని అలాగే లక్ష రూపాయల లోన్లు ఇస్తారని అలాగే మహిళలకు కుట్టు మిషన్లు ఇస్తారని చెప్పి, మోసం చేసిందని అలాగే మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు ఇస్తమని కేసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఈసారి మైనార్టీలు అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్



పార్టీకి ఓటు వేసి భారీ ఎత్తున గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ పచ్చల జగన్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ రషిద్ హుస్సేన్ ఎండి మజాహర్ ఎండి ఫయాజ్ ఎండి ఖలీల్, ఎండి అఫ్రోజ్, ఎండి సమీర్, ఎండి ఇంతియాజ్, ఎండి బిలాల్, ఎండి ఫరీద్, ఎండి వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి ఎక్కడ చేసింది

*భువనగిరి ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలో సంజీవ్ నగర్, హన్మాన్ వాడ, ఆర్‌బీ నగర్, స్టేషన్ గడ్డలలో ఇంటింటికి తిరిగి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని భువనగిరి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బస్తీలో బస్తి దవాఖాన, పట్టణంలో సెంటర్ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసిందని, కరోనా కష్టకాలంలో అందరికీ ఉచితంగా టీకాలు వేసి ఉచిత వైద్యాన్ని కేంద్రం అందించిందని అనానరు. బీఆర్ఎస్ పాలనలో జిల్లా కేంద్రమైన భోనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తేలేనటువంటి దద్దమ్మ పైళ్ల శేఖర్ రెడ్డి అని, అలాంటి వాళ్లకు ఓటు వేసే బదులు ఒక్కసారి బీజేపీకి ఓటు వేసి చూడండి అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్లా నర్సింగరావు, పట్టణ అధ్యక్షులు పాద రాజు ఉమాశంకకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, విజయ్ భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పంచేద్దుల బలరాం, కౌన్సిలర్ రత్నపురం బలరాం,



కవితా నర్సింహా చారి, విజయ్ కుమార్, సుమ వెంకటేష్, బొర్రా రాకేష్, బీజేవైఎం నాయకులు పట్నం కపిల్, జిల్లా నాయకులు కోళ్ల బిక్షపతి, రాత్నపురం శ్రీశైలం, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లావణ్య, వైజయంతి, దొంత సుమిత్ర, ఉడుత భాస్కర్, యాట వెంకటేష్, తుమ్మల నగేష్, ఏర్పుల శివ, గిరిధర్ చారి, ఆకుతోట రామకృష్ణ, పల్లేపాటి వేణు, సత్యవతి, రమేష్, నగేష్, కిషన్ జీ, కృష్ణ చారి, రామకృష్ణ, ఉషా కిరణ్, ఉపేందర్, కోల్లోజు సతీష్, సంతోష్, దిలీప్, వేణుమాధవ్, శ్రీను, రవీందర్, కిరణ్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త



## అక్రమ మద్యం అరికట్టడానికి ప్రత్యేక చర్యలు

### -జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్

*భువనగిరి ప్రభాతవార్త:*

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి అక్రమ మద్యం అరికట్టడంలో భాగంగా మద్యం యొక్క వాస్తవికతను తెలుసుకోవడానికి వేరిట్ యాప్ రూపొందించబడిందని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేరిట్ యాప్ ద్వారా మద్యం బాటిల్ తెలంగాణ రాష్ట్రానికి చెందినదా కాదా తెలుసుకోవచ్చునని, లిక్కర్ బాటిల్‌పై క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేస్తే బాటిల్ ఏ ప్రాంతానికి చెందినదో తెలుసుకోవచ్చునని, నాన్ డ్యూట్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. అక్రమ గోదాములు, డంపులు, మద్యం అక్రమాలకు సంబంధించి టోల్ ఫ్రీ 1800-425-2523 నెంబరుకు ఫర్యాదు చేయవవచ్చునని ఆయన ఆట్టి ప్రకటనలో తెలిపారు.

## పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకై ఇంటింటా ప్రచారం


*భువనగిరి ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ వ్యవసాయ మార్కెట్ కమటీ డైరెక్టర్ మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునాథన ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆజాద్ రోడ్‌లోని శ్రీరామ భక్త భజన మండలలో పైళ్ల శేఖర్ రెడ్డి పేరుమీద అర్చన చేసిన అనంతరం పార్టీ నాయకురాలు వార్డ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నర్సిరెడ్డి మల్లేష్ తంగళ్ళపల్లి లక్ష్మణాచారిలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. భువనగిరి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత శేఖర్ రెడ్డికి దక్కుతుందని ప్రధానంగా రోడ్లు డ్రైనేజీ చెరువు కట్ట అధునాతనంగా అభివృద్ధి పలు కాలనీలలో అభివృద్ధి పనులు చేశారని ఓటర్లకు వివరించారు. మూడోసారి గెలిపించుకోని పట్టణంలోని పెండింగ్‌లో ఉన్న పనులన్నింటీనీ పూర్తి చేసుకుని ఆదర్శ పట్టణంగా తీర్యిదిద్దుకోవడానకి శేఖర్‌రెడ్డి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

*భువనగిరి ప్రభాతవార్త:*



పట్టణానికి చెందిన 32వ వార్డు బిజెపి సీనియర్ నాయకులు నరాల జంగయ్య తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..అవినీతి ప్రభుత్వాన్ని, అసమర్థ ఎమ్మెల్యేను ఇంటికి సాగనంపాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం వచ్చిన వెంటనే ఆరు పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి బాటలు వేస్తామని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### బిఆర్ఎస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు

*చింతలపాలెం నవంబర్ 2 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలపరిధిలోని దొండపాడు గ్రామంలోని పలువార్డుల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు భారీగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా కారు ఎక్కిన నాయకులు, కార్యకర్తలు సిఎం కెసిఆర్ నాయకత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు పోటు చిన బచ్చయ్య, పొల్లా కృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, మార్తాల సైదులు, సరిమల్ల కోటిరెడ్డి, పోటు లింగప్రసాద్, పెద బచ్చయ్య, మీగడ నాగరాజు, తవనం మోహన్‌రెడ్డి, కృష్ణయ్య, వీరాంజనేయరెడ్డి, మంచికంటి అచ్చిరెడ్డి, లోకేశ్వరరావు పలువురు కార్యకర్తలు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, నాయకులు వెంకటరంగారెడ్డి, శేషు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజల కోసం పని చేస్తా.ఆశీర్వదించండి

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 2 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బిసి సామాజికవర్గం నుంచి ప్రజాసేవ కోసం పనిచేయడానికి ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీనుంచి పోటీ చేస్తున్న తననుగెలిపించి ఆశీర్వదించాలని ఓజో ఫౌండేషన్ చైర్మన్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని జంగాలగూడెంలో ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేసి పేదలసమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఒక్క అవకాశం ఇస్తే మీవాడిగా పని చేసి రుణం తీర్చుకుంటానని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలిసి సింహం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేలుగా పని చేసిన వారు ఆస్తులు కూడబెట్టుకున్నారు గానీ ప్రజా సమస్యలు పట్టించుకున్నది లేదని విమర్శించారు. ఏ పదవి లేకున్నా ప్రజాసేవ చేసిన తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా 70 మంది యువకులు, 50 మంది మహిళలు రఘుకు మద్దతు తెలిపి పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో సాయి, కుక్కల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పార్టీకి మైనార్టీ నాయకులు మజీద్ రాజీనామా

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మజీద్ సిపిఐ పార్టీకి రాజీనామా చేశారు. గురువారం తన రాజీనామా లేఖను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లుకు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ సి పిఐ పార్టీలో క్రియాశీల సభ్యత్వం కలిగి సుమారు 40 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం పని చేశానని అయినా తనకు పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వనందున మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేసి నట్లు తెలిపారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యచరణపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.

## ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలి

*చింతలపాలెం నవంబర్ 2 ప్రభాతవార్త*

ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సంతోషంగా జీవించాలని భగవంతుని కోరుతున్నట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. గురువారం మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేకపూజల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత దంపతులు పాల్గొన్నారు. సహస్రనామ గణపతి పూజలో పాల్గొని హోమం నిర్వహించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే దంపతులకు ముందుగా ఆలయ అర్చకులు, పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వాదం అందజేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో విజయం సాధించాలని ఆ దేవుడిని కోరినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరుగుతూపాదయాత్ర చేస్తూ కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ సమస్యల పరిష్కారమై పోటీ చేస్తున్న

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 2 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో మహిళ సమస్యల పరిష్కారం కోసం స్వతంత్ర అభ్యర్థిగా హుజూర్‌నగర్ అసెంబ్లీకి పోటీ చేస్తున్నానని విన్నవం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో తమ సంస్థ ద్వారా మహిళ, సామాజిక సమస్యలపై పోరాడుతున్న తాను ఈసారి అసెంబ్లీకి పోటీ చేస్తున్నానని మహిళలు, అన్ని వర్గాల ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు.

## బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులుగా కాంతారావు

*త్రిపురారం,2నవంబర్,ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులుగా లోక్యాతండాకు చెందిన యువ నాయకుడు ధనావత్ కాంతారావు నియామకమయ్యారు. ఈ మేరకు బిఆర్ఎస్ , నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గురువారం నియామక పత్రం అందజేశారు. అనంతరం కాంతారావు మాట్లాడుతూ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న తనను గుర్తించి ఈ పదవి అప్పగించడం పట్ల పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజల చేతిలో వజ్రాయుధం ఓటు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త*



ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధమని సక్రమంగా వినియోగించుకున్నప్పుడే సరైన నాయకులు అధికార పీఠం ఎక్కుతారని ప్రజా కళాకారుడు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి జన జాగో రాష్ట్ర కార్యదర్శి బాదె నర్సయ్య సూచించారు. గురువారం నేరేడుచర్ల పట్టణంలోని వివిధ వార్డుల్లో కళాజాత ప్రదర్శన నిర్వహించి ఓటర్లను చైతన్యపరిచారు. ప్రభుత్వ పాఠశాలలను గురుకుల పాఠశాలలుగా మార్చాలని, ప్రతి పల్లెలో ఆస్పత్రులు ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యేలకు, ఎంపిలకు వేతనాలు లేకుండా ప్రజా సేవ చేయాలన్నారు. ఓటుకు నోటు ఇస్తే వారిని పదవి నుంచి తొలగించాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాలు పొందిన వారికి రిజర్వేషన్లు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, లక్ష్మి, స్వప్న, మరియమ్మ, కోటమ్మ, సత్తమ్మ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా చిలకరాజు శ్రీను

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త*



ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నేరేడుచర్ల పట్టణానికి చెందిన చిలకరాజు శ్రీను నియామకమయ్యారు. అక్టోబర్ 29, 30 తేదీలలో హైదరాబాద్ నగరంలో జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో ఏఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర నియమించినట్లు తెలిపారు. చిలకరాజు శ్రీను ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పని చేశారు. ఈ సందర్భంగా గురువారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో మరెన్నోఉద్యమాలు కొనసాగిస్తూ విద్య, వైద్యం, ఉపాధి హక్కుల కోసం నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తానని యువతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. రానున్న రోజుల్లో ఏఐవైఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీ విజయం కోసం అందరూ పనిచేయాలి

*త్రిపురారం,2 నవంబర్,ప్రభాతవార్త:*

అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికల ప్రణాళికను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ విజయం కోసం అందరూ పనిచేయాలని నాగార్జున సాగర్ బిఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ ,ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ,నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధికి ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడెనడ, మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సుశీల్‌నాయక్, లావుడి సేవ, ఎంపిటిసి రవి నాయక్,జయరాం, రేపూరి కొండలు, కాంతారావు,పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాధుని పల్లకీ ఉత్సవం

*మేళ్ళచెరువు నవంబర్ 2 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవములు, హారతులు, పంచామృత అభిషేకములు, శ్రీదత్తాత్రేయ సహ స్రనామ స్తోత్రములు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన సాగుతుంది



***తిరుమలగిరి 02 ప్రభాతవార్త***

రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన సాగుతుందని వాటికి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. గురువారం తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం, మామిడాల తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా రేషన్ కార్డులు ఎవరికి ఇవ్వలేదని డబుల్ బెడ్ రూం ఊసే లేదని దళిత బంధు అక్రమాలకు నిలయమైందని ఆరోపించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేపాక సాయిబాబా, ఝాన్సీరాణి, యాదగిరి, దీనదయాళ్, బంగారు స్వామి, హనుమంతు, సుభాష్‌రెడ్డి, మల్లయ్య, రాకేష్, దేవేందర్ నాయక్, సైదులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్‌షో విజయవంతం చేయాలి

***తుంగతుర్తి, నవంబర్ 2 ప్రభాతవార్త:***



ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజాస్వామిక ప్రేమికులు పాల్గొని రోడ్ షోను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం. ముఖ్య అతిథులు ధర్మసమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారధన్ మహరాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి విజయరామరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉన్నటువంటి సబ్బండ కులాలకు అధికారం రాకుండా అడ్డుపడుతున్న పార్టీలకు బుద్ధి చెప్పడం కోసం తుంగతుర్తి గడ్డ మీద మొట్టమొదటి సారిగా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి దాసరి బాలస్వామి టార్చ్‌లైట్ గుర్తు తో బయలుదేరిన పార్టీ ధర్మ సమాజ్ పార్టీ పేద ప్రజల్ని మభ్యపెట్టి మందు, డబ్బులు ఇచ్చి ప్రలోభాలకు గురిచేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్న పార్టీల భరతం పట్టడానికి ధర్మసమాజ్ పార్టీ తుంగతుర్తి గడ్డమీద నిలబడుతుందని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎలక్షన్ ఇన్‌చార్జి శ్రీకాంత్, నరేష్, వినత్, సందీప్, మదన్, అమర్నాథ్, గణేష్, భాస్కర్, శేఖర్, నాగరాజు, రాము, లింగరాజు, నాగార్జున , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వీరబోయిన గంగరాజుయాదవ్

***తుంగతుర్తి, నవంబర్ 2 ప్రభాతవార్త:***



మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వీరబోయిన గంగరాజుయాదవ్ ఎన్నికైన సందర్భంగా సన్మానించిన ఉద్యమ నాయకుడు డాక్టర్ పిడమర్తి రవి తదనంతరం మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చాడ మహేందర్, కొండ రాజు, ఉప్పుల రాంబాబు, మీసాల మహేష్ పాల్గొన్నారు

## డాక్టరేట్ అందుకున్న శాగంటి

***తిరుమలగిరి 02 ప్రభాతవార్త***



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన శాగంటి రాములు ఠాగూర్ ఆడిటోరియం ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో రాష్ట్ర గవర్నర్ డా.తమిలిసై సౌందరరాజన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఇన్‌చార్జి యుఎస్‌ఏ శాంతాను నారాయన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవిందర్ యాదవ్‌ల చేతుల మీదుగా డాక్టరేట్ పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. అనంతారం వాసికి పిహెచ్‌డి పట్టా రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

***తిరుమలగిరి 02 ప్రభాతవార్త***



తిరుమలగిర పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నివాసంలో మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి అవిలయ్య, వీరమల్లు, శ్రీరాములు, నరేష్, మైసయ్య, సమ్మయ్య, వీరసోములు, సైదులు వారితో పాటు పలువురు నాయకులు బిఆర్ఎస్‌లో పార్టీలో గురువారం చేరారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## నామినేషన్ల ప్రక్రియ ఏర్పాటు పరిశీలన

**-పరిశీలించిన రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి**

***తుంగతుర్తి, నవంబర్ 2 ప్రభాతవార్త:***



మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏరాప్టు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రేపటి నుండి 10వ తేదీ వరకు జరుగు నామినేషన్లు ప్రారంభం కానున్న సందర్భంగా పరిశీలించి మాట్లాడుతూ రేపటి నుండి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ జరుగుతుంది. అదేవిధంగా జాతీయ స్టేట్ గుర్తింపు పొందిన పార్ట్ట వారు ఒకరు ప్రపోస్ చేయాల్సి ఉండగా ఇండిపండెంట్ అభ్యర్థిత్వానికి 10మంది సభ్యులు ప్రపోస్ చేయాలి. అలాగే నామినేషన్ వేసే అభ్యర్థి ఎదైనా సలహాలు, సూచనలు మేరకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే దివ్యాంగులు, వృద్ధులు 8వేల పైచిలుకు ఉన్నారు. వారికి బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరిరెడ్డి, డిటి హరిచందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

***దేవరకొండ (రూరల్) 02 ప్రభాతవార్త***



దేవరకొండ మండల పరిధిలోని బద్య నాయక్ తండా గ్రామపంచాయతీలోని లచ్య తండా నుండి దేవరకొండ మండల అధ్యక్షుడు లోకసాని శ్రీధర్‌రెడ్డి, జాటావత్ తండా సర్పంచ్ సుశీల లక్ష్మన్, గొట్టిముక్కుల సర్పంచ్ కడారి ఐయ్యన మరియు మాజీ ఎంపిటిసి లక్ష్మిపతి ఆధ్వర్యంలో గురువారం దేవరకొండ ముద్దు బిడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో బాల్యానాయక్, బిచ్చు, నరహరి, రాంకోటి, హన్మంతు, శ్రీను, నిరంజన్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## నియోజకవర్గంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విజయం సాధిస్తుంది

***దేవరకొండ (రూరల్) 02 ప్రభాతవార్త***



దేవరకొండ నియోజకవర్గంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విజయం సాధిస్తుందని దేవరకొండ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొర్ర కళ్యాణ్ నాయక్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ దేవరకొండ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని ప్రజలందరు భారీ మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. 9 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో యువకులు, రైతులు, ప్రజలు ఎవరు సంతోషంగా లేరని ఆయన అన్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికారంలోకి వస్తే రాజన్న రాజ్యం తెస్తామని ఆయన అన్నారు. ప్రజలందరు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

## నేషనల్ యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ప్రతినిధిగా ఇస్లావత్ నవీన్

***తిరుమలగిరి 02 ప్రభాతవార్త***



నేషనల్ యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఇండియా గురువారం నిర్వహించిన జాతీయస్థాయి సమావేశంలో తెలంగాణ హైదరాబాద్ ఫెడరేషన్ ప్రతినిధిగా ఇస్లావత్ నవీన్‌ను నియమించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సూర్యాపేట జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయిలో నేషనల్ యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో పలు క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులను జాతీయస్థాయికి పంపించేందుకు కృషి చేస్తామని అన్నారు. నా ఎంపికకు కృషి చేసిన జాతీయస్థాయి రాష్ట్రస్థాయి ప్రధాన కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు.

# నాకు మీరు... మీకు నేను అంటూ కార్యకర్తలకు భరోసా

- ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి

*మునుగోడు నవంబర్ 2 (ప్రభాతవార్త)*



నాకు మీరు... మీకు నేను అండగా ఉందామంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కార్యకర్తలకు భరోసానిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తల్లో కొత్త పాత అనే భావన లేకుండా అందరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానన్నారు. ఆపద సమయంలో ప్రతి కార్యకర్తకు అండగాఉంటానన్నారు. ఏ కార్యకర్త అయినా నేరుగా నన్ను కలవండి మీకు మధ్యవర్తిత్వం అవసరంలేదన్నారు. నాకు సపోర్ట్‌గా ఉంటూ మునుగోడులో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ దురాగ్రపు పాలన నడుస్తుందని దానిని అంతమొందించేందుకు మునుగోడు ప్రజలు సిద్ధం కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం వచ్చిందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రామరాజ్య పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొలగాని సత్యం, ననూరి విష్ణువర్ధన్‌రెడ్డి, పాలకూరి యాదయ్య, బూడిద లింగయ్య, పాల్వాయి చెన్నారెడ్డి, బీమనపల్లి సైదులు, జాల వెంకటేశ్వర్లు, పందుల భాస్కర్, యాదయ్య, బాతరాజు సత్తయ్య, జిట్టగోని యాదయ్య, శిరస్సు మల్లయ్య, బొడ్డు యాదయ్య, ఎండి.అన్వర్, టేకుమట్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన గాంధీజి విద్యార్థులు

*చండూరు,2నవంబర్,(ప్రభాతవార్త):*



నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో 67వ జిల్లా స్థాయి కరాటే సెలక్షన్స్-2023లో స్థానిక గాంధీజి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 17మంది విద్యార్థులు పాల్గొనగా నలుగురు విద్యార్థులు మొగుదాల శ్రీనిధి,ఎండి.జోహాఫ్సిన్, సిహెచ్ విష్ణు అండర్ 14లో, కె. అశ్విని అండర్ 17లో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం రోజు గాంధీజి విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఎంపికైన నలుగురు విద్యార్థులకు శాలువాలు కప్పి జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో తనను తాను రక్షించుకునేందుకు కరాటే దోహదపడుతుందని, అంతేకాకుండా కరాటే నేర్చుకున్న విద్యార్థులు శారీరకంగా ,మానసికంగా ఉంటూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతారని అన్నారు. రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో గెలుపొంది తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు,చదివిన పాఠశాలకు పేరుతేవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కరాటే నేర్పిన కోచ్ శ్రీధర్ సాగర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ చెరుపల్లి రామయ్య, ,సత్యనారాయణ మూర్తి, కట్టెకోల వెంకటరావు,పిఈటి గణేష్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు కోసం పాటుపడాలి

*బీబీనగర్, నవంబర్ 2 (ప్రభాతవార్త*



రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని బిజెపి బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడుతూ దేశంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు దిశగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఎపి మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల ఇంచార్జీ సోము వీర్రాజు పిలుపునిచ్చారు. బిజెపి మండల విస్తృత స్థాయి సమావేశంను బుధవారం బీబీనగర్‌లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన గూడూరు నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ తన గెలుపు కోసం ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చినా నిరంతరం అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నార్ల నర్సింగ్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, పొట్ట నవీన్, శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు తదితరులున్నారు.

## మహికో ప్రదర్శన క్షేత్రం పరిశీలించిన రైతులు

*మునుగోడు నవంబర్ 2 (ప్రభాతవార్త*



మండలపరిధిలోని చల్మెడ గ్రామంలోని రైతు కొంక రాజయ్య పత్తి పంట చేనులో గురువారం మహికో కంపెనీ ఏర్పాటుచేసిన ప్రదర్శన క్షేత్రంను పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ జడ్పిఎం విజయ్ బారంబి మాట్లాడుతూ మహికో వారి బాహుబలి +బి4 11 నూతన పత్తి విత్తనం తొందరగా కాపు వస్తుందని పెద్ద కాయలు అధికంగా ఉండి పత్తి తీయడం సులభంగా ఉంటుందన్నారు. ఈ రకం పత్తి విత్తనం ఎకరానికి 15 నుండి 18 క్వింటాలు వస్తుందన్నారు. కంపెనీ ఆర్పీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ అన్ని నెలలకు అనుకూలమైన ఈ రకం పత్తి తొందరగా కాపుకు రావడం వలన గులాబి పురుగును సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. అన్ని నేలలకు అనుకూలమైన వెరైటీ విత్తనం అన్నారు. ఈ ప్రదర్శన చూడటానికి వివిధ గ్రామాల రైతులు, చుట్టు పక్కల రైతులు, 300 మంది వచ్చారు. ఈ కార్య క్రమంలో డిస్ట్రిబ్యూటర్ పొలగోని స్వామి, డి.నాగేశ్వరరావు, బి.సత్యనారాయణ, కంపెనీ ప్రతినిధి టిఎంబి పృధ్వి, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాధుల పండుగ జరుపుకున్న క్రైస్తవులు

- ప్రతిఏటా నవంబర్ 2 ఆనవాయితీ
- సమాధులు ముస్తాబు చేసి కొవ్వొత్తులతో ప్రార్థనలు

*మునుగోడు నవంబర్ 2 (ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని కమ్మగూడెం క్రైస్తవుల స్మశాన వాటికలో సమాధుల (పెద్దల) పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఏటా నవంబర్ 2నఆనవాయితీగా జరుపుకునే ఈ వేడుకలలో కాలం చేసిన తమ వారి ఆత్మలకు శాంతి కలగాలని సమాధుల మీద కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలునిర్వహించారు. అలాగే బాణసంచా కాల్చారు. ఈ పండుగ కోసం రెండు రోజుల ముందే స్మశానాన్ని, సమాధులను శుభ్ర చేసి పిచ్చి మొక్కలు తొలగించి సమాధులకు రంగులు వేశారు. అలాగే సమాధులపై రంగు రంగులపూలను పేర్చి అలంకరించారు. స్వర్గానికి, నరకానికి మధ్యలో ఉన్నటువంటి ఆత్మలు పరమాత్ముడైన ప్రభు సన్నిధికి చేర్చేందుకు ఈ వేడుకలు నిర్వహిస్తామని చర్చి ఫాదర్ ధన్‌రాజ్‌రెడ్డి తెలిపారు. ఇతర గ్రామాల్లో ఉండే బంధువులు తమ వారి సమాధుల వద్ద ప్రార్థనలు చేసేందుకు ఈ పండుగకు వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ ధన్‌రాజ్‌రెడ్డి, ఫాదర్ మారేన్ని స్లీవరాజు, ఫాదర్ విజయ్, మత పెద్దలు, గ్రామ కతోలికులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

*చౌటుప్పల్, నవంబర్ 2 (ప్రభాతవార్త*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం కల్పించి మరింత అభివృద్ధి సాధించుకునేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మసీదుగూడెం గ్రామంలో బుధవారం వివిధ పార్టీలకు చెందిన సుమారు వంద మంది కార్యకర్తలు వాకిటి శివారెడ్డి, నవీన్, లింగస్వామి, శ్రీను, రోషయ్య, అరవింద్, ఎల్లయ్య, భాస్కర్, శివకుమార్‌లతో కలిసి పలువురు నాయకులు, కార్యకర్తలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు వాకిటి భూలక్ష్మమ్మ భూపాల్‌రెడ్డి, గూడూరు నర్సిరెడ్డి, వాకిటి సత్తిరెడ్డి, పిసాటి ధర్మన్‌రెడ్డి, సత్తిరెడ్డి, పాండురెడ్డి, నర్సిరెడ్డి, మల్లారెడ్డి, భానుచందర్, నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## జిల్లా స్థాయి జానపదనృత్య పోటీల్లో జనగాం ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 2 (ప్రభాతవార్త*



సమగ్ర శిక్షణ తెలంగాణ హైద్రాబాద్ వారి సహకారంతో జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జానపద నృత్య పోటీల్లో బాల బాలికలు సమానం అనే అంశంపై ఉత్తమ ప్రదర్శనతో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన బాలికలను డిఇఓ నారాయణరెడ్డి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ జోసెఫ్, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, జ్యూరీ కమిటీ సభ్యులు, జనగాం హెచ్ఎం ఎండి.ఖలీమొద్దిన్‌లు అభినందించారు. కార్యక్రమంలో పిఇటి మహేష్ తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ప్రత్యేకాధికారి

*మునుగాల, (ప్రభాతవార్త :*

మండల పరిధిలోని బరాకత్‌గూడెం గ్రామంలో పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకాధికారి డీఎల్‌పీవో శ్రీరాములు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఓటర్లు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు చేపట్టాలన్నారు. వసతులు కల్పనకు కృషి చేసిన పద్ధతులను వారికి ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఆంజనేయులు, సర్పంచ్ కొప్పుల వీరమ్మ, ప్రధానోపాధ్యాయులు ఎర్ర అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న కేసీఆర్

## రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్, నవంబర్ 2, ప్రభాతవార్త: రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలనను సాగిస్తున్నారని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కన్న అధికంగా దివ్యాంగులకు 4000 వేల రూపాయల పింఛన్ ఇస్తున్నది తెలంగాణ లోనే



అని తెలిపారు. అనంతరం లింగాల దూపహాడ్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ బిజెపీ చెందిన 100 కార్యకర్తలకు ఆయా గ్రామాల సర్పంచులు మామిడి వెంకన్న బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సూర్యాపేట జిల్లా

# కలెక్టర్ ఎస్పీ, పలు శాఖల అధికారులతో సమావేశం

-సరిహద్దు జిల్లా శాఖలతో కోఆర్డినేషన్ మీటింగ్

-సమావేశానికి హాజరైన ఇరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పలు శాఖల అధికారులు

కోదాడ రూరల్ ప్రభాతవార్త: జరగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సాఫీగా కొనసాగేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు గురువారం ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లలో ఆ జిల్లా కలెక్టర్ ఎస్పీ ఇతర శాఖల అధికారులతో, సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర జిల్లా యంత్రాంగంతో కో.ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు నిబంధనలు ప్రకారం పారదర్శకంగా కొనసాగేందుకు పూర్తి సహకారం ఇస్తానన్నారు. ఈ రాష్ట్రం నుండి అక్రమంగా తరలించే మద్యం డబ్బులు, ఇతర వస్తువులపై సరిహద్దుల్లో గట్టి భద్రత చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తామన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ముక్త్యాల చెక్‌పోస్ట్





రామాపురం ఎక్స్ రోడ్ చెక్‌పోస్ట్‌ల వద్ద గట్టి భద్రతను చేపడతామన్నారు. ఆయా శాఖల నుండి పూర్తి సమాచారం సూర్యాపేట డివో జిల్లా కలెక్టర్ వెంకటరావు మాట్లాడుతూ..ఆయా జిల్లాల నుండి అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి రవాణా అవుతున్న డబ్బు మద్యంతో పాటు ఇతర అంశాలపై తమ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు రెవెన్యూ ఎక్సైజ్ ఇన్కమ్‌ట్యాక్స్ బ్యాంక్ కమర్షియల్ టాక్స్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి అజిత్, సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, నందిగామ ఆర్డీవో సాయిబాబా, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ కోదాడ డిఎస్పి ప్రకాష్ ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

-అభ్యర్థులు నిబంధనలు పాటించాలి

గురువారం నుంచి ప్రారంభం కాబోతున్న నామినేషన్ల ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని రిటర్నింగ్ ఆఫీసర్ సూర్యానారాయణ అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 12 గంటల నుండా మధ్యాహ్నం 3గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన పార్టీల నుండి అభ్యర్థులు తమ వెంట ఐదుగురిని, స్వతంత్ర అభ్యర్థుఉలు తమ వెంట పది మందిని వెంట తీసుకొని రావాలని సూచించారు. అంతకిమించి ఎవరిని అనుమతి ఇచ్చేది లేదని పేర్కొన్నారు. గురువారం నుండి రిటర్నింగ్ అధికారి కార్యాలయం, పరిసర ప్రాంతం 144 సెక్షన్ అమలులో ఉంటుందని సూచించారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బురదలో వేసినట్లే

-రూ.5వేల కోట్ల అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే: గొంగిడి

రాజాపేట ప్రభాతవార్త: ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బురదలో వేసినట్లేనని డిసిసిబి ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో పలువురు నాయకులు పుట్ట బాల నరసయ్య, బోయిని రాములు, బాలరాజు, మల్లేశంలు తన 150 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. గత ఎన్నికల్లో ఆలేరు ప్రజలు ఎమ్మెల్యేగా బీఆర్ఎస్, ఎంపీగా కాంగ్రెస్ పార్టీ వారిని గెలిపించగా ముఖ్యమంత్రి



కేసీఆర్ రూ.5వేల కోట్లు అభివృద్ధి పనులు నియోజకవర్గంలో చేపట్టఆ, కాంగ్రెస్ ఎంపీ కనీసం రూ.లక్ష పని కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, కంచర్ల శ్రీనివాస రెడ్డి, పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, రేగు సిద్దులు, జాల సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, సందిల వెంకటేశం, ఆకిరెడ్డి నరసింహులు, గుర్రం నరసింహులు, ఎర్రగోకుల జస్వంత్, ఎర్ర గోకుల రాజు, చెరుకు కనకయ్య, జాల సురేష్, మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిల్లకుదురు రాజు, మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షుడు స్థిరపంగ మహేష్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, కారే నవీన్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ అభ్యర్థుల నామినేషన్ల సందర్భంగా పోలీస్ బందోబస్తు

## జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే

సూర్యాపేట క్రైం, నవంబర్ 2, ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ పోలీస్ బందోబస్త్‌ను నిర్వహించారు. 100 మీటర్ల పరిధిలోకి ఎవ్వరూ రాకుండా చూసుకోవాలని తెలిపారు. పోలీస్ నోడల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పోలీస్ నోడల్ అదికారులను, హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గానికి డీఎస్పీ నాగభూషణం, కోదాడ అసెంబ్లీ నియోజకవర్గానికి డీఎస్‌పీ ప్రకాష్, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి డీఎస్‌పీ రవి అని తెలిపారు. నామినేషన్ వేసే అబ్యర్థి తరపున 4 గురు వ్యక్తులకు అనుమతి, సీసీ కెమెరాలు ఏర్పాట్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ కేంద్రం రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఇద్దరు సీఐ, ఆరుగురు ఎస్ఐలు, రెండు సెక్షన్ల పారామిలటరీ బలగాల సిబ్బంది సహా 50 మంది సిబ్బందికి పైగా బందోబస్తు, ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా నోడల్ అధికారులు బందోబస్తు విధులు నిర్వర్తించాలని, 100 మీటర్ల పరిధిలో నిబందనలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు.

# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

## -కేంద్రాలను పరిశీలించిన అధికారులు

ప్రభాతవార్త సూర్యాపేట :



శాసనసభ ఎన్నికల్లో భాగంగా నేటి నుంచి అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 కేంద్రాల నియోజకవర్గ కేంద్రాలల్లో నామినేషన్ల స్వీకరణకు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి గావించారు. కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు గురువారం నామినేషన్ దాఖలు కేంద్రాలను పరిశీలించి ఏరా ్వట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. హుజూర్‌నగర్‌లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఎస్.వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డే పరిశీలించారు. అనంతరం ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద ఏలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. తుంగతుర్తిలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ఆయా నియోజకవర్గాలల్లో నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్నందున అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు సిద్ధం అవుతున్నారు.

